మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 25-02-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 142 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# పక్కా భవనాలు కట్టించాలి

## "మొదటి దశ నాడు-నేడు పనులు మార్చికల్లా పూర్తి చేయాలి

## పాఠ్యపుస్తకాల నాణ్యత బాగుండాలి

## మన బడి నాడు- నేడు కార్యక్రమంపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి: విద్యాకానుకలో ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీని చేర్చాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠ్యపుస్తకాల నాణ్యత బాగుండాలని, విద్యార్థులకు ఏర్పాటు చేసే బెంచ్‌లు సౌకర్యవంతంగా ఉండాలని పేర్కొన్నారు. మనబడి నాడు-నేడు కార్యక్రమంపై సీఎం వైఎస్ జగన్ బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మొదటి దశ నాడు-నేడు పనులు మార్చికల్లా పూర్తి చేయాలి. స్కూళ్ళు కలర్‌ఫుల్‌గా మంచి డిజైన్లతో ఉండాలి. స్కూళ్ళలో ఇంటీరియర్ కూడా బావుండాలి. రెండో దశలో మరింత మార్పులు చేయాలి, విద్యార్థులకు ఏర్పాటుచేసే బెంచ్‌లు సౌకర్యవంతంగా ఉండాలి. పనుల్లో ఎక్కడా నాణ్యతా లోపం రాకూడదు. మనసా వాచా కర్మణ నిబద్ధతతో పనిచేయాలి. అప్పుడే మనం అనుకున్న ఫలితాలు సాధిస్తాం.

టేబుల్స్ విషయంలో మరింత జాగ్రత్త అవసరం, టేబుల్స్ హైట్ కూడా చూసుకోవాలి. ఇక వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏడో తరగతి వరకు సీబీఎస్ఈ విధానంలో బోధన జరగాలి. ఆ తర్వాత ఏటా ఒక్కో తరగతికి పెంచుతూ పోవాలి. అలా 2024 నాటికి 10వ తరగతి వరకు సీబీఎస్ఈ విధానం అమలు చేయాలి" అని మార్గనిర్దేశం చేశారు. అదే విధంగా 390 పాఠశాలల భవన నిర్మాణానికి సంబంధించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్, పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, పాఠశాల విద్యా శాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, సమగ్రశిక్షా అభియాన్ ఎస్‌పిడి వెట్రిసెల్వి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### పక్కా భవనాల్లో ప్రభుత్వ పాఠశాలలు

"ప్రభుత్వ పాఠశాలలకు పక్కా భవనాలు లేని పరిస్థితి ఎక్కడా ఉండకూడదు. కచ్చితంగా భవనాలు కట్టించాలి. నాడు - నేడులో భాగంగా ఆ పాఠశాలలన్నింటికీ భవన నిర్మాణాలు శరవేగంగా జరగాలి. రాష్ట్రవ్యాప్తంగా పక్కా భవనాలు లేని 390 పాఠశాలలకు భవనాల నిర్మాణం చేపట్టాలి" అని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

### పాఠశాలల్లో మరుగుదొడ్ల శుభ్రత

స్కూళ్లలో టాయిలెట్ల శుభ్రతపై సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా,

తరువాయి 2లో..

# వారసత్వం పేరుతో పీఎస్‌యూలను నడపలేం

## ప్రధాని నరేంద్రమోదీ



దిల్లీ: వారసత్వంగా వస్తున్నాయన్న పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను (పీఎస్‌యూ) నడపలేమని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వాటి ఆర్థిక పరిపుష్టికి ఆర్థిక సాయం అందించడం భారమని వ్యాఖ్యానించారు. నష్టాల్లో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజాధనంతో నడుస్తున్నాయని చెప్పారు. నాలుగు వ్యూహాత్మక రంగాలు మినహా అన్ని రంగాల ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టంచేశారు. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అస్సెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) ఆధ్వర్యంలో ప్రైవేటీకరణ అంశంపై నిర్వహించిన వెబినార్‌లో ఆయన బుధవారం మాట్లాడారు. వ్యాపారం అనేది ప్రభుత్వ వ్యవహారం కాదని ఈ సందర్భంగా ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. వ్యాపార రంగానికి ప్రభుత్వం తనవంతు తోడ్పాటునందిస్తుందని చెప్పారు. ప్రభుత్వమే స్వయంగా వ్యాపారం చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం అని వివరించారు. సంపద సృష్టి, ఆధునికీకరణ నినాదంతో ముందుకెళ్లుతున్నామని చెప్పారు. ప్రభుత్వం వైదొలిగే రంగాలను ప్రైవేటు రంగం భర్తీ చేస్తుందన్నారు. ప్రైవేటు రంగం పెట్టుబడులు, అత్యుత్తమ విధానాలను తెస్తుందని వివరించారు. వారసత్వంగా వస్తున్నాయన్న కారణంతో ప్రభుత్వ రంగ సంస్థలను నడపలేమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించినప్పటి పరిస్థితులు వేరు అని వివరించారు. 50-60 ఏళ్లనాటి

తరువాయి 2లో..

# ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులదే బాధ్యత

## జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : జీవీఎంసీ ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ పేర్కొన్నారు. బుధవారం వి.ఎం.ఆర్.డి.ఏ.చిల్డ్రన్స్ ఎరీనా లో ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని, సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో మూడు ఘట్టాలు ఉంటాయని, పోలింగ్ ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అనంతరం చేయవలసిన పనులను ముందుగా సమీక్షించుకొని తగిన ముందస్తు చర్యలను చేపట్టాలన్నారు. పోలింగ్ కు ముందుగా చేసే పనులలో బ్యాలెట్ పేపర్ సిద్ధం చేయడం ప్రముఖమైనదని తెలిపారు. నామ పత్రాల విరమణ కు ముందుగానే బ్యాలెట్ డ్రాఫ్ట్ ప్రతిని సిద్ధం చేసుకుంటే బాగుంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నియమాలను అనుసరించి ముందుగా జాతీయ పార్టీలు తరువాత ప్రాంతీయ పార్టీలు చివరగా స్వతంత్రులను తెలుగు అక్షరమాల ప్రకారం వరుసక్రమాన్ని నిర్ణయించాలన్నారు. బ్యాలెట్ పేపర్ తయారీలో ఏమాత్రం అలసత్వం ఉండకూడదన్నారు. గుర్తుల కేటాయింపు లో ప్రతి అభ్యర్థికి 3 గుర్తులను ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉంటుందని, నియమాలను తు.చ. తప్పకుండా గుర్తులు కేటాయించాలన్నారు సమయం తక్కువగా ఉన్నందున బ్యాలెట్ పేపర్ లను 24 గంటలలోగా సర్వీస్ ఓటర్లకు పంపించవలసి వుంటుందన్నారు. బ్యాలెట్ పత్రాలు తయారు అనంతరం జోనల్ కమిషనర్ లు భద్రపరచాలన్నారు. ఎన్నికల నియమావళి అమలు రిటర్నింగ్ అధికారులు చూడాలన్నారు. పోలింగ్ సిబ్బందికి రిటర్నింగ్ అధికారి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులను కల్పించాలని, వేగంగా ఓట్లను వేసేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. సమస్యాత్మక, తీవ్ర సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాలను గుర్తించాలని, పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ, సూక్ష్మ పరిశీలకులు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు, పోలింగ్ ఏజెంట్ లకు నియామక పత్రాలు జారీ చేయాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లకు సీల్ వేయడం, వివరాలను సంబంధిత

తరువాయి 2లో..

## రాజకీయ పక్షాలు నిర్ణీత కాలం లో

# ఫారం "ఎ", ఫారం "బి" లను సమర్పించాలి

## - జివిఎంసి కమిషనర్ నాగలక్ష్మి



విశాఖపట్నం :- కోవిడ్ - 19 మహమ్మారి వలన గత సంవత్సరం వాయిదా పడిన జివిఎంసి ఎన్నికలు తిరిగి మార్చి 10వ తేదీన నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిన విషయం అందరికీ విదితమే. రాష్ట్ర ఎన్నికల కమిషన్ తన ఉత్తర్వులలో జివిఎంసి కి సంబంధించిన ఎన్నికల ప్రక్రియ గత సంవత్సరం ఎక్కడ నిలుపుదల చేయబడి ఉందో అక్కడ నుండి ప్రారంభించడానికి ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా మార్చి 3వ తేదీన మధ్యాహ్నం 3 గంటల లోపు అభ్యర్థులకు నామినేషన్లు ఉపసంహరణ గడువును సూచిస్తూ

తరువాయి 2లో..

# ఏపీలో కొత్తగా 94 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 32,494 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 94 కేసులు నిర్ధారణ అయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలో

తరువాయి 2లో..




Star Facilities with Economic Price
@ 999/-



Centrally located
with good hospitality

- 32 " LED TV with USB drive
- E-Safe Locker
- Coffee / Tea Maker
- WIFI Internet
- 24 Hrs running hot/cold water
- Lift facility
- Standby Generator
- Complimentary Mineral Water Bottle

Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers,
Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

# నూతన విద్యావిధానాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి

## దక్షిణ భారత విసిల సమావేశంలో రాష్ట్ర గవర్నర్




విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన విద్యావిధానాన్ని పటిష్ఠంగా అమలు చేయడంలో విశ్వవిద్యాలయాలు కృషి చేయాలని తద్వారా ప్రపంచ శ్రేణి మానవ వనరులను దేశానికి అందించే అవకాశం ఏర్పడుతుందని ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్యంలో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఎఐయు) వర్చ్యువల్ విధానంలో నిర్వహిస్తున్న దక్షిణాది రాష్ట్రాల (సౌత్ జోన్) వైస్ చాన్సలర్ సమావేశాలను ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. దాదాపు 34 సంవత్సరాల తరువాత విద్యా రంగంలో

తరువాయి 2లో..



# 86వ వార్డులో జనసేన అభ్యర్థి కాదా శ్రీను ప్రసారం



గాజువాక: 86 వ వార్డ్ జనసేన, బీజేపీ ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థి కాదా శ్రీను ఎన్నికల ప్రచారం ఉవ్వెత్తున జరుగుతుంది. వార్డులోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఎదురుగా ఉన్న అశోక్ నగర్ ఏరియా లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అభ్యర్థి కాదా శ్రీను మాట్లాడుతూ ప్రజలలో తమ పార్టీ కి మంచి స్పందన వస్తున్నదని అన్నారు. ఏ అధికారం లేకుండానే రావుల చెరువు ను సుమారు 2 కోట్ల నిధులతో అభివృద్ధి చేసామని,2 కోట్ల నిధులతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ ను ఏర్పాటు చేశామని, కార్పొరేటర్ గా తనను గెలిపించితే ఈ ప్రాంతానికి కేంద్ర నిధులతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న తనకు మార్చి10న జరగబోవు జీవీఎంసీ ఎన్నికల్లో గ్లాస్ గుర్తు పై అమూల్యమైన ఓటు ను వేసి తనకు అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బొండా యల్లాజీరావు, అడపా వెంకటేశ్వర రావు, బాలం ప్రకాష్, గంద్రేడ్డి గణేష్, ఆజాద్, ప్రసాద్, సంతోష్, అల్లు రామారావు, కర్రి మహాలక్ష్మి నాయుడు,మడక రాములు ,అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాలి...

***- జిల్లా అదనపు ఎన్నికల అధికారి మరియు సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య.***

***- పోలింగ్ కేంద్రాల సిబ్బంది కి ప్రత్యేక అవగాహన కల్పించారు***



నర్సీపట్నం : మున్సిపాలిటీ ఎన్నికలు మార్చి 10వ తేదీన జరగనున్న నేపథ్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో రిటర్నింగ్ , అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం లో జిల్లా అదనపు ఎన్నికల అధికారి మరియు సబ్ కలెక్టర్ ఎన్ మౌర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా పని చేయాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నర్సీపట్నం డివిజన్ లోప్రశాంతంగా నిర్వహించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీకృతజ్ఞతలుతెలియజేస్తున్నానని , అదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికలను కూడా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మార్చి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల తో ముగుస్తుందనీ , అనంతరం పోటీలో నిలబడే అభ్యర్థుల పేర్ల తుది జాబితాను పబ్లికేషన్ చేయాలన్నారు. మార్చి 10 వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలు , మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎలక్టోరల్ రోల్ ప్రక్రియ విధిగా అమలు అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ ప్రక్రియ జరగనున్నదన్నారు. మార్చి 14వ తేదీ ఓట్ల లెక్కింపు ఉదయం 7 గంటల నుండి జరుగుతుందన్నారు. నర్సీపట్నం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక అధికారి గా ఉన్న జాయింట్ కలెక్టర్ ( ఆసరా , సంక్షేమం) ఆర్ గోవిందరావు ఆర్ వో లు ,ఏ ఆర్ వో లకు ఎన్నికల విధివిధానాలపై శిక్షణను అందించారు. పోలింగ్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా పరిశీలించి అక్కడి లోటుపాట్లను గుర్తించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, నిరంతర విద్యుత్తు ,మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లను పరిశీలించాలన్నారు.

మున్సిపల్ ఎన్నికల శిక్షణా కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మరియు మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## పాడిరైతుల శ్రేయస్సే హెరిటేజ్ డెయిరీ లక్ష్యం
## మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : పాడిరైతుల శ్రేయస్సే లక్ష్యంగా హెరిటేజ్ డెయిరీ పనిచేస్తుందని మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు . మండలంలో వెదురువాడ గ్రామంలో మరిడిమాంబ పండుగ సందర్భంగా హెరిటేజ్ డెయిరీకి పాలు సరపరా చేసే పాడిరైతులకు మేనేజర్ శేషు బుధవారం స్టీల్ బేషిన్లు పంపిణి చేశారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకు అధిక ధర చెల్లిస్తూ , బ్యాంక్ ల నుండి తక్కువ వడ్డికి రుణాలు ఇప్పిస్తూ పాడిరైతుల అభివృద్ధికి డెయిరీ కృషి చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో బైరాగరాజు , నరసింహరాజు , వరలక్ష్మి తదితర పాడిరైతులు పాల్గొన్నారు .

## గడప, గడపకు జగనన్న నవరత్నాలు, సంక్షేమ పథకాలు అందుతున్నాయి




విశాఖపట్నం : దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాలు మేరకు పర్యటనలో భాగంగా ..... 1టౌన్,టౌన్ హాల్, గాంధీ బొమ్మ,చిన్నమ్మ వారి వీధి, ప్రాంతంలో... గడప, గడపకు జగనన్న నవరత్నాలు, సంక్షేమ పథకాలు అందు తున్నాయ, లెవా అన్ని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీధిలో పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్లు, కాలువలు, వంటి సమస్యలు ఏమైనా ఉంటే వాటి... పరిష్కారాలకోసంఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ..దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధముగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 38వార్డు కార్పొరేటర్ అభ్యర్థి, బెహరా వెంకట రత్నం కార్యక్రమంలో 38 వార్డు ఇంచార్జ్ జేర్రిపోతుల ప్రసాద్ సంక బత్తుల సన్యాసి రావు (38 వార్డు ప్రెసిడెంట్ ),

ఉమ్మడి సుధా (యూత్ ప్రెసిడెంట్ ) ఎండాడ సురేష్ (బూత్ ప్రెసిడెంట్ ) అన్వార్ (మైనారిటీ నాయకులు ) సాయిమ్మ, ముత్యాలమ్మ, ఈశ్వరమ్మ,పద్మా వైస్సార్సీపీ నాయకులు... కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇ. బోనంగిలోఅక్రమమట్టిదందా
### ప్రభుత్వఅదాయానికి బారీగా గండ



పరవాడ : పరవాడ మండలము ఈదులపాక బోనంగి రెవిన్యూ పరిదిలో గల యస్ టిబిఎల్ లే అవుట్ కు ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 251లో విచ్చలవిడిగా చెరువు మట్టిని కొందరు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ఈచెరువు మట్టిదందా అదికారపార్టినాయకుల కన్నుసన్నలో జరిగితుంది అని విమర్శలు వినిపిస్తున్నాయి. రాత్రి,పగలుతేడా లేకుండా 251సర్వేనెంబర్ లోగల గెడ్డపోరంబోకులో మట్టినితవ్వి అక్రమదారులు సొమ్ము చేసుకుంటున్నారు.ఈప్రాంతము పారిశ్రామికప్రాంతముగా దినాదినా అభివృద్ధి చెందడముతోఈప్రాంతములో మట్టికి అదిక డిమాండ్ ఉండటము వలన అక్రమదారులు కన్ను ఈగెడ్డపోరంబోకు పై పడింది. దీనిద్వారా ప్రభుత్వఅదాయానికి బారీగా గండి ఏర్పడుతుంది. ఇప్పటికైనా సంబందిత అదికార్లు స్పందించి ఈఅక్రమ మట్టిదందాను అరికట్టి ప్రభుత్వ అదాయాన్నికాపాడాలనీ పలువురు కోరుతున్నారు. ఈఅక్రమ మట్టిదందాపై స్దానిక తహశీల్దార్ బివి రాణిని వివరణ కోరగా ఈఅక్రమ మట్టిదందా మావరకు రాలేదుఅనిఅన్నారు. ఈప్రాంతలో గస్తీని ఏర్పాటుచేస్తామన్నారు. అక్రమంగా మట్టినితరిలిస్తే ఏంతటివారైనా సహించేదిలేదున్నారు.వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవనీ అన్నారు.

## స్టీల్‌ప్లాంట్ అమ్మకంపై బరితెగించిన బిజెపి

*ఫిబ్రవరి 26 రాస్తారోకోలను జయప్రదం చేయండి*



విశాఖపట్నం : విశాఖ స్టీల్‌ప్లాంట్ 100% అమ్మాలనే కేంద్ర బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకంగా ఆంధ్రరాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆంధోళన చేస్తున్న ప్రవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించకుండా వేగంగా చర్యలు చేపట్టటాన్ని సిపిఐ(ఎం) గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రైవేట్ వ్యక్తులు బిడ్డింగ్ దాఖలు చేయటానికి అవసరమై స్టీల్‌ప్లాంట్ యొక్క వివరాలను వెంటనే తెలియజేయాలని ప్లాంట్ యాజమాన్యాన్ని కేంద్రప్రభుత్వం కోరింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సాధ్యమైనంతత్వరలో బడాకార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేయాలని ప్రయత్నం చేస్తున్నది కేంద్రసర్కార్. దీనికి ఆంధ్రరాష్ట్ర ప్రజలేకాదు దేశవ్యాప్తంగా బిజెపి ప్రజా, కార్మిక ప్రతిఘటన ఎదుర్కోవల్సివస్తుందని హెచ్చరిస్తున్నాం.

బిజెపిరాష్ట్రనాయకత్వం రోజుకొకమాట మారుస్తూ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారు. యిప్పుడు నరేంద్రమోడీ ప్రభుత్వం ప్లాంట్ సమాచారం కొరకు యాజమాన్యానికి పంపిన ఆదేశాలపై ఏ సమాధనం చేప్తారు? యిప్పటికైన బిజెపి రాష్ట్ర నాయకత్వం బిజెపికి రాజీనామాచేసి ఉద్యమంలో కి రావాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే ఎంఎల్‌జి మాధవ్ కూడా తక్షణం తన పదవికి రాజీనామాచేయాలని కోరుచున్నాం. ఉద్యమానిన్న ఉధృతంలో భగాంగా ఫిబ్రవరి 26న రహాదారుల దిగ్బంధనం కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటికరణను వ్యతరేకించే అన్ని రాజకీయపార్టీలు, ప్రజాతంత్రవాదులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గోవాలని సిపిఐ(ఎం) కొరుచున్నాం.

మొదటి పేజీ తరువాయి

## పక్కా భవనాలు కట్టించాలి

ఇప్పటికే 27వేల మంది ఆయాలను నియమించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మార్చి మొదటివారంలో వీరందరికీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరికరాలు, పరిశుభ్రంగా ఉంచేందుకు లిక్విడ్స్ అన్నీ స్కూళ్లకు చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

**విద్యార్థుల హాజరుపై ఆరా**

విద్యార్థుల హాజరుకు సంబంధించి తల్లులు, ఎడ్యుకేషన్ సెక్రటరీలు, వాలంటీర్ల మ్యాపింగ్ ప్రక్రియ నడుస్తోందని అధికారులు వెల్లడించారు.ఈ క్రమంలో వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు స్పందించిన అధికారులు మార్చి 15 కల్లా పూర్తిచేస్తామని తెలిపారు.

**ఎక్కడా రాజీ పడొద్దు: విద్యాకానుకపై సీఎం**

విద్యాకానుకలో ఇంగ్లిషు తెలుగు డిక్షనరీని చేర్చాలి. అలాగే పాఠ్యపుస్తకాలు కూడా క్వాలిటీగా ఉండాలి. ప్రైవేటు స్కూళ్లలో ఇస్తున్న పుస్తకాల నాణ్యతతో పోటీగా ఉండాలి. ఎక్కడా కూడా రాజీపడొదద్దు. టీచర్లకూ డిక్షనరీలు ఇవ్వాలి. అమ్మ ఒడి కింద ఆప్షన్ తీసుకున్న విద్యార్థులకు ఇచ్చే ల్యాప్‌టాప్‌లు క్వాలిటీ, సర్వీస్ ముఖ్యం.

## ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారులదే బాధ్యత

కవర్లలో సీల్ చేయవలసి ఉంటుందన్నారు. జివిఎంసి కమిషనర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి హ్యాండ్ బుక్ ను సమగ్రంగా చదివి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సిబ్బంది సమన్వయంతో పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు.

**వారసత్వం పేరుతో పీఎస్‌యూలను నడపలేం**

విధానాల్లో సంస్కరణలు అవసరమన్నారు. ప్రజాధనం సద్వినియోగమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు అవసరమైన బాటలను బడ్జెట్ వేసిందని మోదీ అన్నారు.

## నూతన విద్యావిధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

సంస్కరణలకు నిర్ణయించడం శభపరిణామం అన్నారు. భారత దేశంలోని విశ్వవిద్యాలయాలు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ యువతలో నైపుణ్యాలను పెంచే దిశగా నూతన కోర్సులను రూపొందించాలని సూచించారు. బోధనతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ప్రపంచ ర్యాంకింగ్‌లో అగ్ర స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. రానున్న రెండు దశాబ్ధాలలో భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచ పటంలో నిలపడానికి నూతన విద్యా విధానం అమలు తప్పనిసరి అన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు) ప్రత్యేక సంచికను గవర్నర్ ఆవిష్కరించారు. గీతం అధ్యక్షులు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ ప్రపంచ ర్యాంకింగ్‌ను అందుకోగల సత్తా భారతదేశంలోని విద్యా సంస్థలకు ఉందని అయితే విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి అన్ని విధాలుగా లభించినప్పుడే వాటి సామర్థ్యం బయటకు వస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను ప్రోత్సహించడంలో సమ ప్రాధాన్యత ఉండాలని సూచించారు. నూతన విద్యావిధానాన్ని అమలు చేసేందుకు అవసరమైన ఆర్థిక సహకారం ప్రభుత్వాలు నుంచి విశ్వవిద్యాలయాలకు లభించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం దేశంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీయనుందన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో అమలు చేస్తున్న సంస్కరణలను వివరించారు. ఏఐయు అధ్యక్షుడు డాక్టర్ తేజ్ ప్రతాప్ మాట్లాడుతూ దేశంలోని విశ్వవిద్యాలయాలు నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయని వాటికి తగినన్ని నిధులు అందిస్తే నూతన విద్యా విధానం సమర్థంగా అమలు జరుగుతుందన్నారు. ఏఐయు సెక్రటరి జనరల్ డాక్టర్ పంకజ్ మిట్టల్ మాట్లాడుతూ దేశంలోని 822 విశ్వవిద్యాలయాలు ఏఐయులో సభ్యుత్వం కలిగి ఉన్నాయని తెలిపారు. ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లు, అధ్యాపక శిక్షణ, క్రీడలు, యువజన కార్యక్రమాల నిర్వహణలో విశ్వవిద్యాలయాలకు సహకరిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయాలలో పరిపాలనా సంస్కరణలు, ఆర్థిక అంశాల పై వైస్ ఛాన్సలర్‌లు చర్చించే అంశాలను, సూచనలను ప్రత్యేక నివేధిక రూపంలో ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు.

నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్ (ఎన్‌బిఏ) అధ్యక్షుడు ప్రొఫెసర్ కె.కె.అగర్వాల్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలకు స్వయం ప్రతిపత్తి లేనిదే ఏవిధమైన సంస్కరణలు అమలు సాద్యపడదన్నారు. నూతన విద్యా విధానంలో కళాశాలల తనిఖీ ఏవిధంగా ఉంటుందో ఇంకా స్పష్టత అవసరమన్నారు. అఖిలభారత సాంకేతిక విద్యామండలి (ఏఐసిటిఇ) డైరక్టర్ రవీంద్రసోనీ మాట్లాడుతూ సాంకేతిక విద్యాసంస్థలకు అనుమతులను, తనిఖీలను పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా అమలుచేస్తున్నట్లు తెలిపారు. దేశంలో లక్ష మందికి పైగా అధ్యాపకులకు గత ఏడాది 917 శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని ఇది ప్రపంచ రికార్డు అని తెలిపారు. భవిష్యత్‌లో ఏఐసిటిఇ అనుమతులు ఇతర కార్యక్రమాలు ఆన్‌లైన్‌లోనే కొనసాగుతాయని తెలిపారు. గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ జయశంకర్ వరియర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ విసిల సమావేశాలలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 200 మంది విసిలు పాల్గొన్నారు.

## ఏపీలో కొత్తగా 94 కరోనా కేసులు

నమోదైన మొత్తం కేసుల సంఖ్య 8,89,503కి చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 7,168 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయారు. ఒక్కరోజు వ్యవధిలో రాష్ట్రంలో 66 మంది పూర్తిగా కోలుకోగా.. ఇప్పటివరకు రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 8,81,732కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 603 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 1,38,07,747 కరోనా సాంపుల్స్‌ని పరీక్షించినట్లు ఆరోగ్య శాఖ బులెటిన్‌లో వెల్లడించింది.

### రాజకీయ పక్షాలు నిర్ణీత కాలం లో
## ఫారం “ఎ”, ఫారం “బి” లను సమర్పించాలి

నోటిఫికేషను తెలిపియున్నారు. ఇది ఇలా ఉండగా జివిఎంసి లో జరగబోయే ఎన్నికలలో ఇప్పటికే నామినేషన్ వేసి మరణించిన వివిధ రాజకీయ పక్షాలకు చెందిన అభ్యర్థులకు బదులు మరొక వ్యక్తితో తిరిగి నామినేషన్ ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల లోపు సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద నామినేషన్ దాఖలు చేయుటకు రాష్ట్ర ఎన్నికల సంఘం నూతనంగా ఆదేశాలు జారీ చేశారు. దీనికనుగుణంగా జివిఎంసి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తరపున పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించే నిమిత్తము ఫారం - “ఎ” బీ ఫారం “బి” లను ఆయా రాజకీయ పక్షాలు సమర్పించవలసిన తేదీలు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఫారం “ఎ” పత్రాన్ని సంబందిత రాజకీయ పక్షాలు తరపున ఈనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అథారిటీ వారికి ఆయా రాజకీయ పక్షాల అధ్యక్షులు, జనరల్ కార్యదర్శి మొదలగు వారు సమర్పించాలని మరియు ఫారం “బి” ని మార్చి 3వ తేదీ 3 గంటల లోపు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందించాలని రాష్ట్రంలో గల అన్ని రాజకీయ పక్షాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారు తెలిపారు. కావున, పై విషయమును గమనించి, నిర్ణీత సమయంలో ఫారం - “ఎ” , ఫారం“బి” లను సంబంధిత అథారిటీ వారికి అందించవలసిందిగా జివిఎంసి కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా సంబందిత అన్ని రాజకీయ పక్షాల వారిని కోరారు

## సంత స్థలాలు ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి. ఆదివాసి జేఏసీ డిమాండ్

పాడేరు : రెచ్చిపోతున్న భూ ఆక్రమణ దారులు .పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు . స్థానిక సంస్థల ఎన్నికలు అదును చూసి .ఆదివాసీ ప్రాంతంలో అక్రమ కట్టడాల తో రెచ్చిపోతున్న ఆదివాసేతరులు. సామాన్య ఆదివాసి పేద వాడు ఇల్లు కట్టుకుంటే అధికారులు హడావుడి, చట్టానికి దిక్కరించి అక్రమ కట్టడాలు కడుతున్న బడా బాబులకు, అధికారులు ప్రజాప్రతినిధులు వత్తాసు. పాడేరు మండలం , గుత్తుల పుట్టుపంచాయతీ వారపు సంత కు కేటాయించిన కలలో సైతం లెక్కచేయకుండా భూ కబ్జాదారులు రెచ్చిపోతున్న పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదివాసి జేఏసి జిల్లా కోకన్వీనర్ రామారావు దొర, కో-కన్వీనర్ లు కూడా రాధాకృష్ణ, జవ్వాది సూర్యనారాయణ, సుర్ల అప్పారావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు వారు మాట్లాడుతూ: స్థానిక సంస్థల ఎన్నికల అదును చూసి ఆదివాసీ ప్రాంతంలో భూ కబ్జాదారులు అయినా ఆదివాసేతరులు రోజు రోజుకి రెచ్చిపోయి అక్రమ కట్టడాలు కడుతున్నారని వారికి వత్తాసుగా అధికారులు ప్రజా ప్రతినిధులు ద్వంద వైఖరి అవలంభిస్తున్నారని, పేదవాడికి అన్యాయం పెద్దలకు ఒక న్యాయం అధికారులు ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారని , ఆదివాసి ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆదివాసీ ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు ఇదే అంశంపై అతి త్వరలో గుత్తులపుట్టు సంత బయలు లో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసి జిల్లా కోకన్వీనర్ లో బూడిదే సుమన్ ,బీ మాదవ్, గుత్తులపుట్టు జేఏసీ నాయకులు కే రామలింగం, ప్రసాద్, అంజన్ కుమార్ రంది చిన్నయ్య, వంతల శ్రీను, బాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 55వార్డు వై కాపా శ్రేణులు విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న - కె.కె రాజు





విశాఖసిటీ : విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని కె.వి.యన్ శశికళ ఆధ్వర్యంలో 55వార్డు ధర్మానగర్ లో ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సమీక్ష సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రానున్న జివిఎంసి ఎన్నికల్లో మన వార్డు నుండి పోటీచేస్తున్న వై కా పా మన కె.వి.యన్ శశికళ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వుడా రవి రాజు,సేనాపతి అప్పారావు,దుప్పలపూడి శ్రీనివాసరావు,కె.పి రత్నాకర్,గంగా మహేష్‌సీనియర్,మధు,ఎర్రంశెట్టి శ్రీనివాస్, జుంజూరు గోవింద్,ఎర్రబెల్లి నూకరాజు,యం.డి గౌస్,బోర ఈశ్వర రెడ్డి,బద్రి,సొండి సురేష్,జామి దాసు, జగదీష్,పరదేశి,సంతోష్,లక్ష్మి, నాయకులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 51 వ వార్డులో వైసీపీ విస్తృత ప్రచారం ...



విశాఖపట్నం : జీవీఎంసీ 51 వ వార్డులో వైసీపీ వార్డు అభ్యర్థి రెయ్యివెంకటరమణ వార్డు పరిదిలో విస్తృత ప్రచారం చేపట్టారు . ఈమేరకు వార్డులో పరిధి 263బూత్ గాంధీనగర్-1 , -2 బుదవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు . కార్పోరేషన్ ఎన్నికల్లో విజయం సాదించిన మరుక్షణం వార్డులో మౌలిక సదుపాయల కల్పనకు చర్యలు చేపట్టడంతో పట్టుగా వార్డు పరిథిలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . కార్యక్రమంలో బాగంగా రహదారులపై వ్యాపారాలు సాగిస్తున్న చిరు వ్యాపారుల వద్ద కెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . కార్యక్రమంలో అబ్జర్వ్ శ్రీనివాస్ , బి.సి కార్పొరేషన్ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, సీనియర్ మహిళా నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు మరియు సభ్యులు ,వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం




విశాఖపట్నం : విశాఖపట్నంలోని రామాటా కీసుదరి శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాల మరియు ఎ.ఎస్. రాజా స్వచ్ఛంద రక్తదాన కేంద్రం సంయుక్తంగా ఈ రోజు రక్తదాన శిబిరాన్ని కళాశాలలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరి కరస్పాండెంట్ టి. రవిశంకర్ వర్మ ముట్లాడుతు 18 సంవత్సరాలు నిండిన, 55 సంవత్సరాల వరకు గల స్త్రీ, పురుష బేధం లేకుండా అందరూ ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడంవల్ల అనేక ప్రయోజనాలున్నాయని తెలియజేసారు. రక్తదానం చేయడంవల్ల ఐరన్ నిల్వలను సమళ్ల్యు చేస్తుందని, అదిక రక్త పోటును నియంత్రిస్తుందని, కొలస్టాలును తగ్గింస్తుందని, రక్త నష్టం అధిగమించడానికి ఉపయోగపడుతుందని తెలియజేసారు. ప్రతి పురుషులు 3 నెలలకొకసారి మరియు మహిళలు ప్రతి 4 నెలలకొకసారి రక్తదానం చేయడంవల్ల అనేక ప్రయోజనాలున్నాయని తెలియజేసారు. రక్తం అందని కారణంగా ప్రమాదాలలో గాయపడిన వారు ఎందరో మృత్యువాత పడుతున్నారని, మనం ఒకసారి యిచ్చిన రక్తంతో ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని తెలియజేసారు.

కళాశాల డైరక్టర్ ఎస్.ఎస్. మూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విధిగా రక్తదానం చేస్తే దేశంలో రక్త నిల్వల కొరత కొంతవరకైనా తగ్గించిన వాళ్ళం అవుతామని తెలియజేశారు. COVID-19 సమయంలో రక్తదానానికి ముందుకు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలను తెలియజేసినారు. యువత యిలాంటి సేవా కార్యకమాలలో పాల్గొనడం ఎంతో అభినందనీయం అని కొనియాడినారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, ఎకాడమిక్ కో ఆర్డినేటర్ కె. వెంకటేష్, ఎస్.ఎస్.ఎస్. పి.ఒ. డా౹౹ ఎస్. శ్రీనివాసరావు, ఎ.ఎస్. రాజా బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి డా౹౹ రాధారాణి గారు మరియు మేనేజర్ రాం రవి శంకర్, అద్యాపక, అద్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మధురవాడ టీడీపీ కి షాక్....



మధురవాడ : విశాఖ జిల్లాలో టీడీపీకి మరో భారీ షాక్ తగిలింది, భీమిలి నియోజకవర్గం జోన్ 1 పరిధి 6 వ వార్డ్ లో టీడీపీ కి ఇంతవరకు సేవలందించిన పోతిన ప్రసాద్ పార్టీ నుంచి వైదొలుగుతున్నట్లు బుధవారం ఓ ప్రకటన విడుదల చేసారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అభిమానంతో టిడిపి పార్టీలో చేరానని అప్పటినుండి పార్టీకి ప్రజలకి ఎనలేని సేవలు అందించాలని కానీ పార్టీలో సముచిత కల్పించలేదని మనస్తాపం చెంది పార్టీకి దూరం అవుతున్నానని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తపరిచారు, గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి అండగా ఉంటూ మెజారిటీ ఓట్లు కొల్లగొట్టామని కానీ టీడీపీ అధిష్టానం మమ్మలను గుర్తించలేదని తెలిపారు. ఈ వ్యవహారంపై అనేకమార్లు పార్టీ పెద్దలతో చర్చించిన వారు సరిగ్గా స్పందించకపోవడంతో తన సహచరులతో కలిసి పార్టీ వీడుతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవహారాల్లో, తమ వెంట నిలబడి సహకారం అందించిన సహచరులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మంత్రి అవంతి అద్వర్యంలో వైసీపీ లో చేరుతున్నట్లు ప్రకటించారు.

# కోవిడ్ వ్యాక్సిన్ లో అపోహలు వద్దు

- వ్యాక్సిన్ వేసుకుని పోలీసులు విధినిర్వహణకు ఎప్పుడూ సన్నద్ధంగా ఉండాలని పిలుపు ..
- ఆర్మ్మడు రిజర్వ్ హెడ్ క్వార్టర్ లో కోవిడ్ వ్యాక్సిన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఏఅర్ డిస్పీ అర్.పి.ఎల్.శాంతికుమార్....



విశాఖపట్నం : కైలాసగిరి ఆర్మ్మడు రిజర్వ్ హెడ్ క్వార్టర్ లో కోవిడ్ వ్యాక్సిన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఏఅర్ డిస్పీ అర్.పి.ఎల్.శాంతికుమార్, స్పెషల్ పార్టీ, ఆర్మ్మడు రిజర్వ్ సిబ్బందిలో స్పూర్తి నింపేందుకు ... మొదటగా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్న డిఎస్పీ, విధి నిర్వహణకు ఎప్పుడు పోలీసులు సన్నద్ధంగా ... అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఈమేరకు విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్మడు రిజర్వ్ నందు పోలీసులకు ఏర్పాటు చేసిన కోవిడ్ వ్యాక్సిన్ కేంద్రాన్ని డిస్పీ అర్.పి.ఎల్.శాంతికుమార్ బుధవారం ప్రారంభించారు. డిస్పీ సిబ్బందిలో స్పూర్తిని నింపేందుకూ , పోలీసులకు ఆదర్శంగా మొదటగా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్నానన్నారు . ఈ సంథర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఏఅర్ డిఎస్పీ సిబ్బందితో మాట్లాడారు. కోవిడ్ వైరస్ గురించి ప్రపంచంలో చాలా పరిశోధనలు జరుగుతుందన్నారు. కరోనా వైరస్ ఎప్పుడు ఏవిధంగా మారుతుందో తెలియదన్నారు.

సెకండ్ వేవ్ కరోనా వైరస్ వస్తే లాక్ డౌన్ చేయాల్సిన పరిస్దితే ఏర్పడితే ముందుగానే వ్యాక్సిన్ వేసుకుని పోలీసులు విధినిర్వహణకు ఎప్పుడూ సన్నద్ధంగా, అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాక్సిన్ వేసుకున్న తరువాత కూడా జాగ్రత్తలు పాటించడం తప్పనిసరిన్నారు. మాస్క్ లు, శానిటైజర్లు పాటు భౌతిక దూరం పాటించాలన్నారు. డాక్టర్ల సలహా మేరకు ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు. కోవిడ్ వ్యాక్సిన్ పట్ల ఉన్న అపోహాలు విడనాడాలన్నారు. కోవిడ్ మహమ్మారిని నియంత్రించడంలో మన జిల్లా పోలీసులు ఎంతో ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ రోజు 430 మంది పోలీసులు కైలాసగిరి ఆర్మ్మడు రిజర్వ్ నందు వ్యాక్సిన్ వేయించుకున్నారు. కార్యక్రమంలో ఏఆర్ అర్ఐలు రామకృష్ణ, అరవింద్ కిశోర్, వెంకటరావు, మురళి మోహన్ రావు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



*20/29వ వార్డులో లిగడప గడపకు మీ వైస్సార్సీపీ మీ ఉరికిటి నారాయణరావులి అనే కార్యక్రమం గౌరవ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ గారి ఆదేశాల మేరకు ప్రజా సమస్యలు తెలుసుకోవటం కోసం కన్నయ్య పేట ఏరియా అంతా పర్యటించడం జరిగింది వార్డ్ ప్రజలు.మరియ ముఖ్యముగా మహిళలు అందరు కూడా హారతులు తో స్వాగతం పలికి బ్రహ్మరధం పట్టారు ఎన్నికలు ఏ క్షణం లో వచ్చిన ఫ్యాన్ గుర్తు కె ఓటు వేసి గెలిపిస్తాం అని భరోసాను ఇచ్చారు... ఈ కార్యక్రమంలో వార్డులో వున్నముఖ్య నాయకులు కండిపల్లి సతీష్.చోల్లంగి శేఖర్, అప్పలరాజు, సారిపల్లి వెంకటరమణ. బుల్లెట్ రవి. రెహనా. మరియు నాయకులు. కార్యకర్తలు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు*

# 50 వ వార్డులో వైకాపా విస్తృత ప్రచారం



మాధవధార : గ్రేటర్ విశాఖ 50 వ వార్డులో వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వావిలపల్లి ప్రసాద్ వంశీ నగర్ లో విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. బుధవారం ఉదయం కార్యకర్తలు, అభిమానులు, మహిళలతో కలిసి గడపగడపకు వెళ్లి వైఎస్ఆర్సిపి చేపట్టే సంక్షేమ పథకాలను వివరించి అర్హులందరికీ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

మార్చి 10న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని వావిలపల్లి ఓటర్లను ఇంటికి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. జై జగన్, జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలతో వంశీ నగర్ ప్రాంతం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో వార్డు అబ్జర్వర్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కృష్ణ రావు, బగాది బాలకృష్ణ, మహిళా నాయకురాలు లక్ష్మి, సోనీ, నంబాల ఈశ్వరరావు, మెట్ట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



*విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డులో శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు కార్పొరేట్ అభ్యర్థి, అలుపనకనకరెడ్డి ప్రచారం జోరుగా సాగుతోంది, సాగుతున్న సమయంలో ప్రజలను ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా ఆరా తీస్తున్న కనకరెడ్డి అంతేకాక నాకు ఒకసారి కార్పొరేటర్గా అవకాశం ఇవ్వండి ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి అడుగుతున్నా కనకరెడ్డి నేను నాయకుడుని కాదు మీ సేవకుడిని అని హామీఇచ్చారు.*

# 59వ వార్డులో గడప గడపకి వైకాపా



ములగాడ: 59వ వార్డులో వార్డ్ అధ్యక్షుడు పుర్రె సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ములగాడ కాలనీ లో గడప గడపకు వైకాపా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డ్ వైకాపా కార్పొరేటర్ అభ్యర్థి పుర్రె పూర్ణశ్రీ పాల్గొని కాలనీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు. పశ్చిమ వైకాపా ఇంచార్జ్ మళ్ళా విజయ ప్రసాద్ చొరవ తో వార్డ్ లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని అన్నారు.

తనకు ఒక్కసారి కార్పొరేటర్ గా అవకాశం కల్పిస్తే వార్డ్ ను ఆదర్శ వార్డ్ గా తీర్చుదిద్దుతానని అన్నారు. వైకాపా వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి గా ఎన్నికల్లో పోటీలో ఉన్నానని, మార్చి నెల10వ తేదీ న జరగబోవు జీవీఎంసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కుంచరావు ,చిరంజీవి, పెద్దాడ అప్పారావు, డేవిడ్,దేని, ఇస్సాక్,గాలి సన్యాసి రావు, పెద్దిరాజు, సుధ రాణి,నిమ్మల లక్ష్మి, కర్రి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



*గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా 90 వార్డులో వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ అభ్యర్థి చుక్క ప్రసాద్ రెడ్డి తన శ్రీమతి చుక్క యామిని తో కలిసి వార్డు పరిధి కనకమహాలక్ష్మి నగర్ కాకాని నగర్ మొదలగు ప్రాంతాలలో గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తున్న దృశ్యం*

# విజయభాను సంపాదకీయం

## విద్యాబోధన కీలకమైనదిగా...

రాజకీయ ఆర్థికరంగంలో కాకలు తీరిన పీవీ నరసింహారావుకు సామాజిక పరివర్తనపై కూడా స్పష్టమైన అవగాహన ఉన్నదనడానికి ఆయన అధికార యంత్రాంగంలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా చెప్పవచ్చు. మహిళా సమానత్వం సాధించడానికి విద్యాబోధన కీలకమైనదిగా ఆయన భావించారు. 'మహిళల కోసం సంస్కరణలు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో 1991 ఆగస్టు 21వ తేదీన జరిగిన సదస్సులో ఇచ్చిన ప్రారంభోపన్యాసంలో- విద్యారంగంలో వివక్షను రూపుమాపితే, మిగతా సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని ఆయన వివరించారు. మహిళల ప్రయోజనాల పరిరక్షణకు తగిన శాసనం కూడా చేయాలని ఆయన అన్నారు. చట్టం కూడా తోడైతే, విద్యావంతులైన మహిళలు తమ హక్కుల కోసం తామే పోరాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే సమాజంలో పరివర్తన రావాలని కూడా ఆయన బోధించారు.

నేను కొంతకాలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నాను. అనేక అంశాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధి శాఖను నిర్మించవలసి వచ్చింది. ఇది ఆయా శాఖల కార్యదర్శులను ఒకచోట చేర్చడం కాదు, మానవ వనరులకు సంబంధించిన అనేక అంశాలను ఒక సమ్యగ్దృష్టితో చూడటం. ఒక టీచర్ ఒక విద్యార్థిని పాఠశాలకు తీసుకుపోవాలని భావిస్తుంది. ఆ విద్యార్థి అనారోగ్యం తో ఉన్నాడు కనుక, తల్లి పంపనంటుంది. 'అనారోగ్యం వైద్యశాఖకు సంబంధించినది, నాది విద్యా శాఖ. అందువల్ల విద్యార్థిని తీసుకుపోతాన'ని టీచర్ అంటుంది. టీచర్‌కు ఆరోగ్యంతో సంబంధం లేదు. కానీ, తల్లి తమ బిడ్డ ఆరోగ్యాన్ని, చదువును అన్నింటినీ పట్టించుకుంటుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఒక తల్లి మాదిరిగా అన్ని అంశాలను పట్టించుకోవాలనేది రాజీవ్ జీ ఆలోచన.

కుమారుడు కావొచ్చు, కుమార్తె కావొచ్చు, ఒక శిశువుకు సంబంధించిన అన్ని అంశాలను పట్టించుకోవాల్సిందే. కుమారుడైతే బడికి పంపడం, కుమార్తెను బడికి వద్దనడం సరికాదు. అందువల్లనే బాలికా విద్యకు సంబంధించి ప్రత్యేక కృషి జరుపాలని నూతన విద్యా విధానం సూచిస్తుంది. మొదట విద్యారంగంలో వివక్ష తొలగాలి. విద్యారంగంలో వివక్షను నిర్మూలించినట్లయితే ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రూపుమాసిపోతాయని నాకు అనిపిస్తున్నది. అన్ని సమస్యలు మటుమాయమైపోతాయని నేననడం లేదు. కొన్ని నిబిడీకృతమైన సమస్యలుంటాయి. కానీ, మానవులతో సాధ్యమైనన్ని సమస్యలు పరిష్కరించవచ్చు. కొందరు తల్లిదండ్రులు కొడుకును బడికి పంపుతారు తప్ప, కుమార్తెను పంపరు. ఈ భావజాలం ప్రజల మనసులో నాటుకుపోయి ఉన్నది. మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నవారు తల్లిదండ్రుల్లో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నించాలి.

మహిళలు విద్యావంతులైతే, వారి రక్షణకు చట్టం కూడా చేసినట్లయితే, ఇక వారి హక్కుల కోసం వారే పోరాడుతారు. వారి హక్కుల కోసం వారు కాకుండా, మరెవ్వరు పోరాడుతారు? వారు పోరాడకుండా ఉండటం మంచిది కాదు. ఈ పోరాటం ఎంతోకాలం సాగదు. కొంతకాలానికి మగవారు కూడా దిగి వస్తారు. విద్యావంతులైన మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకుంటారు. ఇప్పటికీ సమాజంలో అనేక మూఢ నమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయి. సతీసహగమనం వంటి దురాచారాలు పాత కాలానికి సంబంధించినవి ఇంకా ఉన్నాయి. మహిళలు అయిష్టంగానే వీటికి బలవుతున్నారు. ఈ దురాచారం అమలులో ఉన్న ప్రాంతం గురించి నేను వివరాలు సేకరించాను. ఈ హీనమైన దురాచారాన్ని వారు గౌరవనీయమైనదిగా భావిస్తున్నారు. ఈ దురవగాహన ఉన్నంతకాలం స్త్రీల పట్ల ఈ దురాచారం కొనసాగుతూనే ఉంటుంది. దేవదాసీ విధానం మరో దురాచారం. దేవుడు కను క మాట్లాడగలిగితే మనం చేస్తున్న పనులకు తీవ్ర నిరసన వ్యక్తం చేసేవాడు. మనలాగా మరే సమాజం ఇంతగా దేవుడిని వాడుకొని ఉండదు. దేవుడిని అత్యంత దోపిడి చేస్తున్న వాడు మానవుడే.

రాజకీయాల్లో ఏమీ జరుగుతున్నదనేది చూస్తూనే ఉన్నాం. మూఢనమ్మకాలు మనుషుల్లో గాఢంగా నాటుకుపోయి ఉన్నాయి. మనిషికి మతం అనేది అవసరమే కానీ, మతం పేర అనేక నమ్మకాలు ఎంతో నష్టం చేస్తున్నాయి.

# వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో లో 46వార్డు టిడిపి నుండి ఆ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కట్టమూరి సతీష్ ఆధ్వర్యంలో 50మంది మహిళలు మరియు యువకులు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో వుడా రవి రాజు,వరుదు కల్యాణి,మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు 46వార్డు అభ్యర్థి కటుమూరి సతీష్,స్వర్ణమని,చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి - మంత్రి అవంతి



మధురవాడ : స్థానిక జీవీఎంసీ ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను మంత్రి అవంతి కోరారు. బుధవారం 6వ వార్డు కొమ్మాదీ రిక్షా కాలనీ లో వైసీపీ అభ్యర్థి డాక్టర్ లక్ష్మి ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజా సంక్షేమ కోసం అభివృద్ధి పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారన్నారు. అందుకే జగన్ అంటే ప్రజలకు అంత గౌరవమన్నరు. పథకాలు ను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నరని, గత 9 సంవత్సరాలుగా అభివృద్ధి జరగలేదని మండిపడ్డారు. అనేక సంక్షేమ పదకాలు ద్వారా ప్రజలకు చేకూర్చే ఘనత ఒక్క జగన్ కే దక్కిందన్నారు. విశాఖ అంటే జగన్ కు ఒక ప్రత్యేక అభిమానం ఉందని, రానున్న రోజుల్లో విశాఖ కు పరిపాలన రాజధానిగా వస్తుందని అన్నారు. అనంతరం మంత్రి సమక్షంలో బి.జె.పి వార్డు అధ్యక్షుడు రవికుమార్, మరియు రిక్షాకాలనీకి చెందిన టి.డి.పి కార్యకర్తలును వైసిపి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అవంతి కాలేజీస్ డైరెక్టర్ శ్రవణ్, వార్డు అద్యక్షుడు బొట్ట అప్పలరాజు, పోతిన ఎల్లాజి,మూర్తి బాబు,పిల్లా రమణ, గుంటబోయిన సంజీవ్, పోతిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 50 వ వార్డు వైకాపాలో భారీ చేరికలు



మాధవధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో 50వ వార్డు అభ్యర్థి వావిలపల్లి ప్రసాద్ అధ్యర్యంలో టిడిపి,బిజెపి నుండి 50మంది కార్యకర్తలు మరియు యువకులు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో వుడా రవి రాజు, సీనియర్ నాయకులు భరణికనా రామారావు,50 వార్డు ఎలక్షన్ ఇన్చార్జ్ బి.విజయ్, నంభాళ ఈశ్వర్ రావు ,మాసిన లక్ష్మి, సోనీ, శివాజి,జగన్నాధం గారు, సూరీడు తాతబాబు గారు, గేదల సన్యాసినాయుడు, రొంగలి రాము, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### జీవితం - ఒక గమ్యం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...

అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...

బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...

మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

| మాసం : మాఘ; తిథి : ద్వాదశి మ.3.53; పునర్వసు ఉ.11.21; వ.రా.7.34ల 9.12. | గురువారం 25-02-2021 |
|---|---|

a **మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచ యాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. b **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. C **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి.e **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందుతారు. e **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. f **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. g **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది. h **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారు లకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. i **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగా లలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తు వులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. j **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్మలను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు. k **కుంభం** : నిరుద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. L **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.

## సంకీర్తన

# ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠు వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

## ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.



# పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణి



పాడేరు : పాడేరు మేజార్ పంచాయతీ సర్పంచ్-కొట్టగుల్లి.ఉషారాణి బుధవారంమేజార్, పంచాయతీ పారిశుధ్ధ్యకార్మికులకుయూనిఫామ్ వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమెవిలేకర్లతో మాట్లాడుతూ తను చేసేది ఆర్థిక సాయం కానప్పటికీ తనకు తోచినది సాయం చేయాలనే ఉద్దేశంతో వారికియూనిఫామ్, ఇవ్వడం జరిగిందని ప్రతిరోజు వారి సేవా యూనిఫామ్-తోనే ముడిపడి ఉంటుందని.. వారిదిసేవాబవమేముందున్న లక్ష్యామని అందరూ. వారి సేవాలను గుర్తించాలని. మనలో ఒకరిగా చూస్తే.. వారిసేవాలుగుర్తించినా వారు అవుదామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మేజార్ పంచాయతీఉపసర్పంచ్- బుర్రెడి.రాము, మాజీ సర్పంచ్-వర్తన. పిన్నయ్యదొర, టీడీపీ. సీనియర్ నాయకులు. కె.సుబ్బారావును, వార్డుమెంబర్, బుద్ధ.జ్యోతి,పంచాయతీఈఓ.అప్పలశివరాము ,పంచాయతీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# దుడ్డు పాలెం లో నేడు దుర్గ మాంబ, మరిడిమాంబ అమ్మవార్ల పండుగ



చోడవరం: - మండలంలోని దుడ్డుపాలెం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం దుర్గ మాంబ, మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవాన్ని నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు స్థానిక వైసీపీ నాయకులు, గ్రామ సర్పంచ్ కూర్మ దాసు సూర్య లక్ష్మి, మల్లిబాబు తెలిపారు. పండుగ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలతో పాటు క్రికెట్ టోర్నమెంట్ పోటీలు, జిల్లాస్థాయి ఎడ్ల బండి పరుగు పోటీలు, ముగ్గుల పోటీ ఉంటాయన్నారు. అలాగే రాత్రి ఉత్సవంలో రామాంజనేయ యుద్ధం గయోపాఖ్యానం, రేలా రే రేలా, కోలాటాలు, సినీ డుప్స్, బల్ల వేషములు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, విజయవంతం చేయాలని కూర్మ దాసు మాలి బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

# 65వ వార్డులో అట్టహాసంగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



గాజువాక: నియోజకవర్గం 65 వ వార్డు, భానోజీ తోట వద్ద జనసేన - బీజేపీ ఉమ్మడి కార్పొరేటర్ అభ్యర్థిని రెయ్యి రత్న ఆధ్వర్యంలో వార్డ్ జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక జనసేన పార్టీ ఇంఛార్జి, రాష్ట్ర పి ఏ సి సభ్యులు కోన తాతారావు పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన జనాన్ని చూస్తుంటే మున్సిపల్ ఎన్నికలలో జనసేన విజయం తథ్యం అని అనిపిస్తుంది అని అన్నారు. వార్డ్ ప్రజలు అభ్యర్థి రెయ్యి రత్న ని ఆదరించి ప్రతీ ఒక్కరూ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల తరుపున నిలబడి వారికోసమే పోరాడే పార్టీ అని, వార్డులో ఎల్లవేళలా, ఎటువంటి సమయంలో అయినా అందుబాటులో ఉండే విధంగా జనసేన పార్టీ కార్యాలయం స్థాపించి ప్రారంభించడం జరిగిందని అన్నారు. స్థానికురాలు అయిన రెయ్యి రత్న కి అమూల్యమైన ఓటును గాజు గ్లాసు గుర్తుపై వేసి గెలిపించవలసిందిగా కోరారు. అనంతరం ప్రారంభోత్సవం నకు విచ్చేసిన నాయకుల చేతులమీదుగా పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులు పీలా రామకృష్ణ , 40 వ వార్డు జనసేన కార్పొరేటర్ అభ్యర్థి కంఠంరెడ్డి శివ శంకర్ , 57వ వార్డు జనసేన కార్పొరేటర్ అభ్యర్థిని అంగ ప్రశాంతి , మజ్జి వినోద్ , 65వ వార్డు జనసేన కమిటీ సభ్యులు సాడే రామారావు , మజ్జి వాసు , సీరం రమేష్ , తెప్పల చిరంజీవి , పైల దేవరాజ్ , మద్ది జై కుమార్, సనపల ఢిల్లీశ్వర్రావు, సలివిడి దినేష్, గొరపల్లి హరిబాబు, కెల్ల జగదీష్, 65వ వార్డ్ వీర మహిళలు సంధ్య ,వనజ ,కుమారి, కటాడా పద్మ అధిక సంఖ్యలో మహిళలు, జనసైనికులు, జనసేన వీర మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోవాడ లో ఉత్సాహంగా ఎడ్లబండి పరుగు పోటీలు



చోడవరం: - మండలంలోని గోవాడ గ్రామం లో పరదేశమ్మ వారి పండుగ సందర్భంగా ఎడ్లబండి పరుగు పోటీలను బుధవారం మధ్యాహ్నం ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామ ప్రాంత ప్రజలు తరలివచ్చి పోటీలను తిలకించారు. రాత్రి పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

# జీవీఎంసీ మూడో వార్డు వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి మైలపల్లి భారతి షణ్ముఖ రావు ప్రచారం

భీమునిపట్నం : జీవీఎంసీ మూడో వార్డు అప్పి కొండ వీధి , నల్లి వీధి వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి మైలపల్లి భారతి షణ్ముఖ రావు , స్థానిక వైసిపి నాయకులు అచ్చిబాబు, అప్పికొండ అప్పలనా యుడు, సంజీవ రావు, అప్పారావు, కరోతు నాగ, బోని శ్రీను, ప్రభాకర్ నాయుడు డు గార్ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రి వై స్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు మరియు సంక్షేమ పథకాలు,. అదే విధంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గురించి తెలియజే సారు, ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు. మారుపిల్లి రాము, సత్యనారాయణ, అల్లి పిల్లి కోదండ , రాకోతు నర్సింగ్ ,

సి హెచ్ గౌ రి నాయుడు, కె నాగేంద్ర,, సైను, ఆర్ ప్రభాకర్ నాయుడు,కార్యకర్తలు, మహిళలు, యువతీ యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జీవి ఎం సి ఒకటవ వార్డ్ జనసేన అభ్యర్థిని పరిమి భువనేశ్వరి ప్రచారం

భీమునిపట్నం : జీవి ఎం సి ఒకటవ వార్డ్ జనసే న అభ్యర్థి ని పరిమి భువ నేశ్వరి బుదవారం కొండ పేట శివాలయం ఏరియాలో ఇంటి ఇంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జనేసేన నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గజపతినగరంలో రేషన్ సరుకులు పంపిణీ ప్రారంభం

చోడవరం: - మండలంలోని గజపతి నగరం గ్రామంలో ఇంటింటికి రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాస రావు చేతుల మీదగా బుధవారం ప్రారంభించారు. ఈరోజు నుండి రోజుకు 90 కార్డులు చొప్పున ప్రాంతాలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ కె. సత్యనారాయణ, వీఆర్ఏ పొట్ల దుర్గారావు , ఉప సర్పంచ్ కాళ్ల వెంకటలక్ష్మి, వార్డ్ మెంబర్ ఆడారి సోమేశ్వర రావు, కాళ్ల ఆదిబాబు, నానాజీ తదితరులు పాల్గొన్నారు.







గ్రేటర్ విశాఖ కార్పొరేటర్ ఎన్నికల సందర్భంగా 95వ వార్డు వై ఎస్ ఆర్ సి పి కార్పొరేటర్ అభ్యర్థి గా ఎన్నికల బరిలో నిలిచిన ముమ్మన దేవుడు వార్డు పరిధి లక్ష్మీపురం లో కార్యకర్తలతో కలిసి గడపగడపకు ప్రచారం చేస్తున్న దృశ్యం

# రోడ్డు,మంచి నీటి,పాఠశాల సౌకర్యం కల్పించాలి

పాడేరు : స్థానిక పంచాయతీ ఎన్నికల్లో పాడేరు మండలం వంటలమామిడి పంచాయతీ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పాంగి, రాంబాబు రెండవ సారి పోటీ చేసి గెలుపొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఓటు వేసి గెలిపించిన నా పంచాయతీ ప్రజలకు నేను జీవితాంతం ఋణపడి ఉంటానని చెప్పారు. మా పంచాయతీలో ఉన్న సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. గత ఎన్నికల్లో గెలుపొంది కొంతవరకు మా పంచాయతి అభివృద్ధి కి పాటుపడ్డానని ఈ సారి మరింత అభివృద్ధి పనులు పూర్తి చేసి మా పంచాయతీని ఆదర్శ పంచాయతిగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. మా పంచాయతీకి చెందిన కొన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం, మంచినీరు సదుపాయం, గ్రామాలలో సిసి రోడ్ల సదుపాయం లేదు. ఇది నా రెండవ గెలుపు అని నన్ను గెలిపించిన ప్రజలకు తప్పకుండా సేవ చేసి నిరూపించుకుంటానని అన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలని పలు గ్రామ ప్రజలు వేడుకోలు.

పలు గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికి నిత్యవసర సరుకుల రవాణా చేయలేకపోతున్నారు.దింతో కిలోమీటర్ల దూరంనుంచి మోసుకొని తెచ్చుకోవలసి వస్తుంది .

కొన్ని గ్రామాలలో 30 మంది వరకు పిల్లలు ఉన్న కనీసం స్కూల్ గాని అంగన్వాడీ సెంటర్ గాని లేకపోవడం గమనార్హం. పాఠశాల ఉన్న ఊరికి పంపించి చదివించాలి అంటే కొండల మధ్య నడుచుకుంటూ వెళ్ళాలి దారిలో ఏమి జరుగుతుందో అని భయంగా ఉంటుందని పలు గ్రామ ప్రజలు మీడియా ముందు చెప్పారు.ఏది ఏమైనా మాపంచాయతీ(వంటలమామిడి) ఇమిడి ఉన్న గ్రామాలలో రోడ్డు,మంచి నీరు,పాఠశాల సౌకర్యాలు కల్పించాలని అధికారులకు కోరుతున్నారు.

# పరావాడ సర్పంచ్ మోటూరుకు చిరుసన్మానం



పరవాడ : నూతనంగా సర్పంచ్ ఏన్నికల్లో అత్యదిక మెజార్టితో రావాడ నూతన సర్పంచ్ గా గెలిపోందిన మోటూరు సన్యాశినాయుడుకు బుధవారము రాత్రి రేఖవానిపాలెం గ్రామంలో చిరుసన్మానము చేసారు. అనంతరము మోటూరు సన్యాశినాయుడు మాట్లడుతూ నాపై నమ్మకముతో అత్యదిక మెజార్టితో గెలిపించిన పంచాయితీప్రజలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

నాగెలుపులో కీలకపాత్ర పోషించిన జిల్లాతెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్నాకు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు.

ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జోగినాయుడు మరియు రేఖవానిపాలెం గ్రామప్రజలు,యువత తథితర్లు పాల్గోన్నారు.


## జీ వి ఎంసి భీమిలి జోన్ మూడు నాలుగు వార్డు లో టిడిపి అభ్యర్థులు ప్రచారం

భీమునిపట్నం : జీవి ఎం సి భీమిలి జోన్ మూడవ వార్డ్ టిడిపి కార్పోరేటర్ అభ్యర్థి గంటా అప్పలకొండ నూకరాజు బోయవీధి లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చురకల రమణ, కాసరపు నాగరాజు, కాసరపు ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు,

తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలి జోన్ నాలుగవ వార్డ్ ఎన్నికల్లో టిడిపి కి ఓటు వేసి నన్ను గెలిపించాలని నాలుగవ వార్డు టిడిపి అభ్యర్థి గరికిన ఎల్లయ్య (కింగ్) ఓటరులకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జె వి అగ్రహారం, లో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు పాసి. నర్సింగ రావు, రాము, రాజు , బి దాసు , పి.కుమార్, తదతరులు పాల్గొన్నారు.

# మహిళ కంటిలో ఉసిరికాయంత ట్యూమర్

*- కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స - నోస్ ఎండోస్కోపీ సర్జరీ ద్వారా కన్నును కాపాడిన వైద్యులు*




విశాఖపట్టణం : ఎడమ కన్నులోని కనుగుడ్డు కింది భాగంలో ఉసిరికాయ పరిమాణంలో(3సెం.మీ) ట్యూమర్ ఏర్పడిన మహిళకు అత్యంత అరుదైన నోస్ ఎండోస్కోపి శస్త్ర చికిత్స చేసి కిమ్స్ ఐకాన్ వైద్యులు మహిళ కన్నును కాపాడారు. యలమంచిలికి చెందిన ఓ మహిళ , గృహిణి (34) గత కొద్ది రోజులుగా తలనొప్పితో పాటు ఎడమ ముక్కు నుంచి బ్లీడింగ్ అవుతుందని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి, ఈఎన్‌టీ విభాగం అధిపతి, కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ సాయి బలరామకృష్ణను సంప్రదించింది. ఆమెను పరీక్షించిన డాక్టర్ పలు రకాల పరీక్షలు నిర్వహించి కంటిలో గుర్తించిన ట్యూమర్‌ను నోస్ ఎండోస్కోపీ సర్జరీ చేసి ట్యూమర్‌ను తొలగించినట్లు తెలిపారు.

ఈ అరుదైన ఆపరేషన్ గురించి డాక్టర్ సాయి బలరామకృష్ణ వివరిస్తూ “ మహిళ ఎడమ ముక్కుద్వారా బ్లీడింగ్ జరుగుతుందని చెప్పడంతో వెంటనే నోస్ ఎండోస్కోపీ చేయగా ఎటువంటి సమస్య కనిపించలేదు. అయితే సాధారణంగా ఇటువంటి ముక్కులోని సమస్యలను నోస్ ఎండోస్కోపీ ద్వారానే పరిష్కరిస్తాం. కానీ నోస్ ఎండోస్కోపీలో ఎటువంటి సమస్య కనిపించకపోవడంతో సీటీ స్కాన్ చేశాం. అయితే కంటిలోని కనుగుడ్డును పైకి నెట్టుతున్నట్లు ఒక ట్యూమర్ కన్ను ముక్కు మధ్య భాగంలో కనిపించింది. ఆ ట్యూమర్ కన్నులోపలి భాగంలోని కన్నుకు ముక్కుకు మధ్య స్థలాన్ని అంతా ఆక్రమించి కనుగుడ్డును బయటకు తోసేలా ప్రమాదకరంగా ఉంది. వెంటనే ఆప్తమాలజిస్టుల సలహా తీసుకుని తగు జాగ్రత్తలు పాటిస్తూ నోస్ ఎండోస్కోపి ద్వారా కంటిలోపలి గుడ్డుకింద ఉన్న ట్యూమర్‌ను తొలగించాం. ఉసిరికాయ కంటే కూడా పెద్ద పరిమాణంలో ఉన్న ట్యూమర్‌ను కంటి పై భాగం నుంచి కాకుండా ఎండోస్కోపీ ద్వారా సర్జరీ చేసి తొలగించడమనేది వైద్య చరిత్రలో అరుదైన విషయం. అయితే ఈ శస్త్ర చికిత్సలో మరో సున్నితమైన అంశమేమిటంటే ట్యూమర్‌పై ఉండే పొర కంటి భాగానికి ఎక్కువగా అతుక్కుని ఉంది. కన్నుకండరాలు ఎటువంటి డ్యామేజ్ లేకుండా దానిని ఎండోస్కోపి ద్వారా కట్‌చేసి తొలగించాం. ఇటువంటి సర్జరీలు ఇప్పటి వరకు చాలా తక్కువగా జరిగాయి. నేను కూడా ఈ తరహా సర్జరీ చేయడం ఇదే మొదటి సారి. ఆరు సంవత్సరాల క్రితం తలకు చిన్న దెబ్బ తగిలిందని పేషెంట్ వివరించింది.. కానీ, ఈ తరహా సమస్యలు ఎక్కువగా పుట్టుకతోనే ఏర్పడుతూ క్రమంగా పెరుగుతూ ఉంటాయి. ఒక వేళ ఈ ట్యూమర్‌ను కనుక తొలగించకుంటే కన్నుపై ఒత్తిడి పెరిగి పాడైపోయి కంటిచూపు పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉండేది. ఇంకా కొంత ఆలస్యమైతే సర్జరీ కూడా చేయలేని పరిస్థి ఉండేది. చాలా నైపుణ్యంతో సర్జరీ చేశాం. సర్జరీ తర్వాత పేషెంట్ వేగంగా కోలుకుంది. బ్లీడింగ్ ఆగిపోవడంతో పాటు తలనొప్పి కూడా పూర్తిగా తగ్గిపోయిందని చెప్పింది. ఆ తర్వాతనే ఆమెను డిశ్చార్జి చేశాం. “ అని లిడాక్టర్ సాయి బలరామకృష్ణలి చికిత్స విధానాన్ని వివరించారు.

డెర్మాయిడ్ సిస్ట్ కిందనే ట్యూమర్ ను పరిగణించామని, పలురకాల పరీక్షల కోసం పాథాలజీ ల్యాబ్‌కు కూడా పంపించామని డాక్టర్ సాయి బలరామకృష్ణ చెప్పారు. అయితే ఎటువంటి క్యాన్సర్ లక్షణాలు కూడా లేవని నిర్ధారణ అయ్యిందన్నారు. సాధారణంగా నోస్ ఎండోస్కోపీ ద్వారా ముక్కులో ఉండే సమస్యలను క్లియర్ చేస్తాం. మెదడులోనుంచి ఫ్లూయిడ్ లీక్ అయినా.. బ్రెయిన్‌లో ఏవైనా ట్యూమర్స్ స్టీనాయిడ్స్ ద్వారా క్లియర్ చేస్తాం. అదే విధంగా కంటిలోని సమస్యలను కూడా నోస్ ఎండో స్కోపీ ద్వారా క్లియర్ చేసి కంటి చూపు పోకుండా క్లియర్ చేయడమనేది చాలా అరుదైన విషయమని డాక్టర్ సాయి బలరామకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు.

అనంతరం అత్యంత అనుభవజ్ఞులైన డాక్టర్ సాయి బలరామకృష్ణ, ఆస్పత్రి సిబ్బంది కంటికి రెప్పలా చూసుకోవడంతోనే తాను వేగంగా కోలుకుని, సాధారణ స్థితికి చేరానని ఆస్పత్రి డాక్టర్లకు మహిళ కృతజ్ఞతలు తెలిపింది.

## గ్రామీణ ప్రాంత యువతను దేశ రక్షణ రంగానికి అందించడమే గణేష్ డిఫెన్స్ అకాడమీ లక్ష్యం



చోడవరం: - గ్రామీణ ప్రాంత యువతను తీర్చిదిద్ది దేశ రక్షణ రంగానికి అందించడమే గణేష్ డిఫెన్స్ అకాడమీ లక్ష్య మనీ అకాడమీ నిర్వాహకులు పుల్లేటి గణేష్ అన్నారు. చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ తీసుకొని ఉద్యోగం సాధించిన ఎనిమిది మందిని బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నన్నయ యూనివర్సిటీ పూర్వపు వైస్ ఛాన్సర్ ముర్రు ముత్యాల నాయుడు, చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి, ఎస్ ఐ అట్టాడ విభూషణ రావు, ఆర్ కు ప్రసాద్, ప్రముఖ సీనియర్ న్యాయవాది జి కృష్ణవేణి పాల్గొని విజేతలను సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాధారణంగా పట్టణ ప్రాంతాల్లోనే ఇలాంటి అకాడమీలు ఉంటాయని, రూరల్ జిల్లా గ్రామీణ ప్రాంతం చోడవరంలో డిఫెన్స్ అకాడమీ పెట్టి యువతను తీర్చిదిద్దడం అభినందనీయమని గణేష్ ను ప్రశంసించారు. భవిష్యత్తులో మరింతమంది విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అథ్లెట్ నాగేశ్వరరావు, వివిధ ప్రాంతాలకు చెందిన యువత పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలంటూ నిరసన




చోడవరం: - రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణం తగ్గించాలంటూ చోడవరం లో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సంఘం నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన రహదారిలో ఎర్రజెండాలు చేతబూని నిరసన చేపట్టారు. వివిధ టాక్స్ ల రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు వేయడం వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయని, దీనివల్ల సామాన్య ప్రజలు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ధరలను నియంత్రించాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టి తప్పదన్నారు. గ్రామంలో నెమలి నర్సింగరావు, పుట్లూరు రాము, వడ్డాది రాజేష్, నారాయణ రావు, అప్పారావు, శ్రీనివాస్, శంకర్, రాముడు నాయుడు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 84 వ వార్డులో దూసుకెళ్తున్న యశోధ ప్రచారం



అనకాపల్లి ... జీవీఎంసీ 84 వ వార్డులో కార్పొరేటర్ అభ్యర్థి పలకా యశోద. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలకారవి వార్డు ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు చేశారు. వార్డులో ఉన్న పెద్దలను. విలీన గ్రామాలైనప్రజలను.

పార్టీ నాయకులను కలిసితమ ఓటు వేయాలని వారిని కోరారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వానికీ రాని విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగనన్న ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వారు తెలియజేశారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు కాకుండా మరి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం ప్రవేశం పెట్టారని వారు తెలియజేశారు. తమను గెలిపిస్తే 84 వ వార్డు మరింత అభివృద్ధి చేసిచూపిస్తామని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. వారి వెంట 84 వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 3వ వార్డు లో బిజేపి కార్పొరేటర్ అభ్యర్థి కంటుభుక్త సునీత ప్రచారం



భీమునిపట్నం : జీవీఎంసీ 3వ వార్డు భారతీయ జనతా పార్టీ మరియు జన సేన బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థి కంటుభుక్త సునీత ఎగువ పేట, బోయ వీధి, బ్రాహ్మణ వీధి, క్రిష్ణా కాలనీ గెడ్డ, క్రిష్ణా కాలనీ లలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ భీమిలి కో ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు, మూడోవార్డు ఎలక్షన్ కో ఆర్డినేటర్ వాసుపల్లి శ్రీహరి, వార్డు భాజపా నాయకులు తీగల ప్రభాకర్ రావు, ముమ్మిడిశెట్టి సునిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలిపించండి.. వార్డును అభివృద్ధిచేస్తా 81 వ వార్డు అభ్యర్థి కృష్ణకుమారి



అనకాపల్లి .. అనకాపల్లి అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశంపార్టీని గెలిపించాలని, 81 వ వార్డు నుండి పోటీ చేస్తున్న మళ్ల సురేంద్ర సతీమణి కృష్ణకుమారి విజ్ఞప్తి చేసారు. 81 వ వార్డులో ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులోని పలు చోట్ల ఆమె పర్యటించారు. ఆమెతో పాటు, మళ్ల సురేంద్ర, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం ఎమ్మెల్సీ బుద్ద



అనకాపల్లి .. తెలుగుదేశంపార్టీతోనే అభివృద్ధి సాద్యమని ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. బుధవారం 83 వ వార్డులో తెలుగుదేశంపార్టీ కార్పోరేటర్ అబ్యర్ధి శంఖర్ల పద్మలతను గెలిపించాలని కోరుతూ వార్డులో పలు చోట్ల బొద్దపు ప్రసాద్ కార్యకర్తలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అభ్యర్ధులని కార్పోరేటర్లుగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 84 వ వార్డులో టీడీపీ ఇంటింట ప్రచారం



అనకాపల్లి ... 84 వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని శ్రీమతి మాదంశెట్టి చిన్న తల్లి నీలబాబు ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం కరణాల వీధి గొల్ల వీధి చిన్న రాజుపేట ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించాలని ఈ సందర్భంగా ఓటర్లకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దృష్టిలో పెట్టుకొని ఉంచుకొని వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 21 నెలల కాలంలో అనకాపల్లి పట్టణంలో అభివృద్ధి శూన్యం రానున్న కాలం ఏప్రిల్ 1 నుండి ఇంటిపనులు ఇస్తారని ఇప్పటికే ఆర్టీసీ ఛార్జీలు కరెంటు చార్జీలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి ఉన్నాయని శ్రీనివాసరావు తెలిపారు అభివృద్ధికి పట్టం కట్టండి తెలుగుదేశం అభ్యర్థులు గెలిపించండి ఈ కార్యక్రమంలో బోడి వెంకట్రావు మామిడి రాధాకృష్ణ తలారి లక్ష్మీప్రసాద్ కుప్పిలి జగన్ కోట్ని రాంబాబు కోట్ని రామకృష్ణ బత్తుల శ్రీనివాసరావు కొణతాల రత్నకుమారి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు .

## వైసీపీతోనే వార్డు మరింత అభివృద్ధి



అనకాపల్లి ...ఎన్నికల ప్రచారంలో భాగంగా 82 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి సునీత బుధవారం తన భర్త మందపాటి జానకిరామరాజుతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. పూడిమడక రోడ్‌లో ఇంటింటికి వెల్లి కరపత్రాలు అందజేసారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వెసి గెలిపించాలన్నారు. ఈ ప్రచారానికి మంచి స్పందన లభించింది. ఈసందర్భంగా మందపాటి సునీత మాట్లాడుతూ ప్రతీ నెల 1 వ తేదీన ఫించను పంపిణీ చేస్తున్న ఘనత ప్రభుత్వానికి దక్కుతుంధన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలా పంపిణీ చేయలేదన్నారు. ప్రతీ పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నాన్నారు. రానున్న రోజుల్లో వార్డు మరింత అభివృద్ధి చెందాలంటే వైసీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వైసిపి నాయకుల. దాడి భోగ లింగం. సూరి శెట్టి రమణ అప్పారావు. గోన్నాబత్తుల వెంకటరమణ. మల్ల బలరాం. బోడ్డోడు శివకృష్ణ. కర్రీ భాస్కర్ రావు. పలకా రాము. గైపూర్ రాజు. గోన్నాబత్తుల త్రినాధ. మల్ల పృధ్వి. కాండ్రేగుల కృష్ణ. 82 వ వార్డు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణులకు ఘన స్వాగతం పలికిన కరకవలస గ్రామస్తులు

అనంతగిరి : టీడీపీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ చేపడుతున్నారు. ,బోర్రా పంచాయతీ మారుమోగుతోంది. విశాఖపట్నం జిల్లా, అనంతగిరి మండలంలో బోర్రా పంచాయితీ పరిధిలోగల కరకవలస గ్రామం లో టిడిపి కార్యకర్తలు భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. తమ ప్రియతమ నాయకుడు , గిరిజనుల ముద్దు బిడ్డ, జన్నీ. అప్పారావు సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా వైస్ సర్పంచ్ లక్ష్మి తమ స్వగ్రామానికి ఆహ్వానించారు. ముఖ్యఅతిథిగా అరకు నియోజకవర్గ తెలుగుదేశం సమన్వయకర్త , సివేరి. దోన్నుదొర కు ఘన స్వాగతం లభించింది. వీరితో పాటు, వార్డు మెంబర్లు, ద్వారు, సింహాద్రి, జై రామ్, నీల అన్న, తదితర వార్డు మెంబర్లకు స్వాగతం లభించింది. అనంతరం సర్పంచ్, వైస్ సర్పంచ్, వార్డు మెంబర్లు , తమ అనుచరులు, కార్యకర్తలు, అందరూ కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సివేరి .దోన్ను దొర, మాట్లాడుతూ ముందుగా ప్రజల యొక్క ముఖ్యమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను చెప్పారు. ప్రధానంగా గ్రామంలో, మంచినీటి సమస్య , అలాగే వీధి రోడ్లు, డ్రైనేజీ ప్రాబ్లం వంటివి ప్రధాన సమస్యగా వివరించారు. ఇలా మన ఒక్క గ్రామంలోనే కాదు అనేక గ్రామాల్లో ఇదే సమస్య ఉందని ఈ సమస్యలన్నీ పోవాలంటే మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం రావాలని అన్నారు. చంద్రబాబు నాయకత్వం తోనే మన సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం తమ సంక్షేమ పథకాల గురించి చెప్పడమే తప్ప గిరిజన ప్రజల గ్రామాలు అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు.

బోర్రా పంచాయతీ ప్రెసిడెంట్ అప్పారావు మాట్లాడుతూ, ప్రమాణ స్వీకారం అయిన వెంటనే పంచాయితీలో ఉన్న నిధులతో మొట్టమొదటిగా కరకవలస గ్రామానికి మంచినీరు సదుపాయం కల్పిస్తామని చెప్పారు. అలాగే గ్రామంలో డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. నేను ఉన్న ఐదు సంవత్సరాలలో బొర్రా పంచాయతీ లో గల అన్ని గ్రామాల అభివృద్ధికై కృషి చేస్తానన్నారు. తమపై నమ్మకం ఉంచి అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజల వెంటే ఎల్లప్పుడూ ఉంటానని తమకు ఏ కష్టమొచ్చినా ఫోన్ చేయగానే అక్కడకు చేరుకుని ఆ సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రో అధ్యక్షులు, రవి, మాజీ సర్పంచులు, ప్రసన్నకుమార్ , విజయ్ కుమార్, రఫీ, రాజు, పాంగి రాజు, అప్పన్న, బద్రి, రమేష్, త్రినాధ్, పూజారి.గాసి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతగిరి, బిందువులు వద్ద కల్వర్టు నిర్మించాలని గిరిజన సంఘం ధర్నా



అనంతగిరి : వేంగడ పంచాయతీ బందవలస వద్ద కల్వర్టు నిర్మించాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం మండల కార్యదర్శి సీవేరి కొండలరావుఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంద వలస నుండి మెట్టవలస వరకు గతంలో ఎన్ ఆర్ జీఎస్ ద్వారా రోడ్డు మంజూరు అయిందని కల్వర్టు నిర్మాణం చేసినప్పటికీ తుపాను కారణంగా వరద వచ్చి కొట్టుకు పోయాయని ఆయన అన్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు కల్వర్టు పనులు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సప్పి అప్పన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపిడిఒ హేమసుందర్ కు కరోనాటీకా

పరవాడ: పరవాడ ఎమ్ పిడిఒ హేమసుందర్ రావుకు బుధవారము కరోనా టీకా వేసారు. పరవాడ ప్రభుత్వ అస్పత్రిలో అయనతో పాటు పోలీసు, రెవిన్యూ, సచివాలయం, పంచాయితీ సిబ్బంది సుమారు 60మందికి ఈ కరోనా వ్యాక్సిన్ ను వేసామనీ పరవాడ పిహెచ్ సి అదికారి డాక్టర్ రంజిత్ తెలిపారు. వ్యాక్సినేషన్స్ అనంతరము వీరు అరగంట సేపు డాక్టర్ రంజిత్ పర్యవేక్షణలో ఉన్నారు. అనంతరము అయన మాట్లడుతూ కరోనా టీకా విషయములో ప్రతిఒక్కరు అపోహలుకు తోవలేకుండా అందరూ ఈ కరోనా వ్యాక్సిన్ ను వేయించుకోవాలనీ కోరారు.

## గుత్తుల తిరుమలదేవిని అత్యధిక మెజార్టీ తో గెలిపిద్దాం

*- 48వార్డు వై కాపా శ్రేణులు విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కె.కె రాజు*



కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వార్డు కార్పొరేటర్ అభ్యర్థిని గుత్తుల తిరుమలదేవి ఆధ్వర్యంలో వైభవ్ ఫంక్షన్ హాల్లో వైకాపా వార్డ్ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సమీక్ష సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రానున్న జివిఎంసి ఎన్నికల్లో మన వార్డు నుండి పోటీచేస్తున్న వైకాపా 48వార్డు అభ్యర్థిని గుత్తుల తిరుమలదేవి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వుడా రవి రాజు గారు,48వార్డు ఇంచార్జ్ నీలి రవి,మాజీ కార్పొరేటర్ కె.వెంగళరావు,రాయుడు శ్రీను,రాజాన గంగరాజు,చల్లా సత్యనారాయణ రెడ్డి, నాయకులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెడీక్యూరితో పాదాలకు అందం



ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో దూరం నడుస్తుంటాం. దాంతో పాదాలు ఎంతో అలసి పోతుంటాయి. అంతేకాకుండా కొంతమందికి పాదాలు పగిలి నలుగురిలో కలిసినప్పుడు ఆ పాదాలను దాచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అలాకాకుండా వాటిపై కొంచెం శద్ధతీసుకుంటే ఎంతో అందంగా తయారవుతాయి. అప్పుడు ఇతరుల ముందు పాదాలను దాచుకునే దుస్థితి రాదు. మీ పాదాలను అందంగా మలుచుకునేందుకు కొన్ని చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం...అందమంటే ముఖము చక్కగా ఉంటే చాలదు. పాదాలను కూడా అందంగా ఉండాలని కోరుకుంటున్నారు నేటి ఆధునిక యువతులు. వీరి అభిలాషకు తోడుగా నగరాలలో అనేక పెడీక్యూర్ సెంటర్లు వెలిశాయి. కానీ, ఇంట్లోనే ఉండి కొన్ని చిట్కాలను పాటిస్తే సెంటర్లకు పోకుండా మనమే మన పాదాలను అందంగా చేసుకోవచ్చు.

**కాలంతో పనిలేదు...**

పాదాలను ఎండాకాలంలోనే సంరక్షించుకోవాలనే రూలేంలేదు. అన్ని కాలాల్లోనూ శ్రద్ధతీసుకున్నప్పుడే అవి అందంగా తయారవుతాయి. అందుకోసం ఇంట్లోనే తయారుచేసుకునే పదార్థాలతోపాటు, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వారానికి ఒక అరగంట సమయం మీ పాదాలకోసం కేటాయిస్తే చాలు అందమె%నా పాదాలు మీసొంతం. రోజుకు కొన్ని నిమిషాలు మీ పాదాలపై మీ దృష్టి సారించాలి.

**స్మూత్‌గా తయారవుతుంది...**

ఒక ప్లాస్టిక్ బౌల్‌లో గోరువెచ్చని నీటిలో సాఫ్ట్‌నెస్ కోసం కొన్ని చుక్కల 'చామోమైల్' వేయాలి. తరువాత పాదాలను అందులో పదినిమిషాల పాటు అందులో ఉంచాలి. తరువాత తీసి టవల్‌తో తుడిచేస్తేచాలు మీ పాదాలు ఎంతో నునుపుగా తయారవుతాయి. ప్యూమిక్ స్టోన్‌ను నీటిలో ఒక నిమిషం పాటు ఉంచి ఆ రాయితో పాదాల చర్మాన్ని సున్నితంగా రుద్దాలి. అప్పుడు చర్మంపై ఉండే మృతకణాలు చనిపోయి సాఫ్ట్ అండ్ స్మూత్‌గా తయారవుతాయి. మాయిశ్చరె%జింగ్‌క్రీమ్‌గానీ, ఆయిల్‌తో గానీ మీ పాదాలన మర్థనా చేసుకుంటే మీ పాదాలకు విశ్రాంతి కలుగుతుంది. అంతేకాకుండా తిరిగి ఉత్తేజంగా తయారవుతుంది.

**అపుడే అందం వస్తుంది...**

మీరు కాలిగోళ్లకు పాలిష్ వేయాలను కున్నప్పుడు ముందుగా గోరును శుభ్రపరుచుకోవాలి. ఇందుకోసం నెయిల్‌పాలిష్ రియూవర్‌ను ఉపయోగించవచ్చు. రిమూవర్‌ను ఉపయోగించిన తరువాత టవల్‌తో పూర్తిగా శుభ్రపరిచిన తరువాతే పాలిష్ వేసుకోవాలి. అప్పుడే అందం వస్తుంది. పాలిష్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ చర్మానికి తాకకుండా చూసుకోవాలి.

లేదంటే ఎంతో కష్టపడి వేసుకున్నా అందంగా కనిపించదు. ఈ విషయ గుర్తించుకోవాలి. ఎందుకంటే చాలా మంది నెయిల్ పాలిష్ వేసుకుంటే చుట్టుపక్కల చర్మానికి కూడా పెయింట్ అయివుంటుంది. నెయిల్ పాలిష్‌ను రిమూవ్ చేసేటప్పుడు కూడా జాగ్రత్తగా చేయాలి. ఇలా వారానికి ఒక సారి మీపాదాలపై శ్రద్ధుఉంచితే అందమైన పాదాలు మీ సొంతం అవుతుంది.




# ఇలా చేస్తే.. సంతోషం మీవెంటే..

సంతోషం, కోపం, బాధ, ఆందోళన వంటి అనేక భావనలు మనలో సహజంగా కలుగుతాయి. వీటన్నింటికీ మన మెదడులోని రసాయనాలే కారణం. ఈ విషయం శాస్త్రీయంగా నిరూపణ అయిన అంశం. మెదడులో విడుదలయ్యే నాడీ రసాయనాల వల్లే సంతోషం కలుగుతుంది కాబట్టి ఈ రసాయనాలను అదుపులో పెట్టుకుంటే ఎక్కువ ఆనందంగా ఉండొచ్చనేది శాస్త్రవేత్తల మాట. మన చుట్టూ ఉండే పరిస్థితులు, జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటివి ఒత్తిడికి గురిచేస్తాయి. ఫలితంగా ఆనందం దూరమవుతుంది. మరి ఇలాంటి సందర్భాల్లో మెదడులో హ్యాప్పీ కెమికల్స్ విడుదలయ్యేలా చూసుకుంటే మళ్లీ సంతోషాన్ని తిరిగి పొందవచ్చు. ఆనందాన్నిచ్చే రసాయనాలు విడుదలయ్యేందుకు ఏం చేయాలో.. దీనివల్ల సంతోషాన్ని ఎలా పొందాలో తెలుసుకుందాం..

**చల్లని నీటితో**.. ఇది రోజూ క్రమం తప్పకుండా చేసేపనే. చల్లని నీరు తీసుకుని కాస్త ముఖంపై చల్లుకోండి. దీనివల్ల గుండె వేగం తగ్గి, వేగస్ అనే ఓ కీలకమైన నాడీ సంబంధిత నరం ఉత్తేజితమవుతుంది. ఫలితంగా గుండె పనితీరు మెరుగుపడుతుంది. కండరాలు ఎక్కువగా ఆక్సిజన్‌ను వినియోగించు కుంటాయి. వేగస్ ఉత్తేజితమైతే జీర్ణవ్యవస్థ కూడా బాగా పనిచేస్తుంది. మన మూడ్‌ని, ఆలోచనల్ని మార్చేందుకు పరోక్షంగా ఈ ప్రక్రియ తోడ్పడుతుంది.

**సన్నిహితులతో మమేకం**..మూడ్ బాగోలేనప్పుడు ఒంటరిగా, ఒకే ప్లేస్‌లో ఉండడం మంచిది కాదు. వీలైనంత వరకు మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో గడిపేందుకు ప్రయత్నించండి. లేదా ఏదైనా బుక్‌స్టోర్, కాఫీ షాప్, షాపింగ్ కాంప్లెక్స్ వంటి పబ్లిక్ ప్లేసెస్‌కు వెళ్లండి. అక్కడి వారితో సంభాషించండి. ఇలా ఇతరులతో సరదాగా మాట్లాడడం, ఎంజాయ్ చేయడం వల్ల ఆక్సీటోసిన్ విడుదలవుతుంది. దీంతోపాటు సెరటోనిన్ కూడా మెరుగుపడుతుంది. ఈ రెండు రసాయనాలు ఉత్సాహాన్ని కలిగించేవే. అందువల్ల ఇతరులతో సన్నిహితంగా మెదలడం వల్ల మెదడుకు ఈ రసాయనాల వల్ల కొత్త శక్తి లభిస్తుంది. కేవలం తోటివారితో మాట్లాడడం మాత్రమే కాదు. గార్డెనింగ్, డ్రాయింగ్, మ్యూజిక్ వినడం వంటి పనులు కూడా చురుకుదనాన్ని కలిగిస్తాయి.

**చిరునవ్వు**.. సంతోషంగా ఉన్నప్పుడే నవ్వగలుగుతాం అనేది సత్యమే. కానీ నవ్వడం వల్ల కూడా సంతోషం కలుగుతుందనే విషయాన్ని గుర్తించాలి. వీలైనంత వరకు నవ్వుతూ ఉండడానికి ప్రయత్నించండి. చిరునవ్వు అయినా, బిగ్గరగా నవ్వినా సంతోషం కలుగుతుంది. కృత్రిమంగా నవ్వినా, సహజంగా నవ్వినా మెదడులో కలిగే స్పందనలు దాదాపు ఒకేలా ఉంటాయి. అందువల్ల ఒత్తిడి ఎక్కువైనప్పుడు, ఆనందాన్ని కోరుకున్నప్పుడు నవ్వడానికి ప్రయత్నించండి. దీనివల్ల మెదడులో సంతోషాన్ని కలిగించే రసాయనాలు విడుదలవుతాయి. దీంతో మీరు ఆనందంగా ఉండగలుగుతారు.

**సూర్యకాంతితో చురుకుదనం..**

వీలున్నంత వరకు సూర్యోదయం, సూర్యాస్తమయం సమయంలో ఆరుబయట తిరగండి. లేదా ఆఫీస్ వేళల్లో కాస్త సూర్యకాంతి పడేలా చూసుకోండి. అలాగని ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగకూడదు. సూర్యకాంతి మెదడులో సెరటోనిన్ అనే రసాయనం విడుదలయ్యేలా ప్రేరేపిస్తుంది. ఇది మెదడుకు మంచి శక్తినిస్తూ, మనల్ని ఉత్సాహంగా ఉంచుతుంది. శరీరంలో మెలటోనిన్ విడుదలయ్యేలా కూడా సూర్యకాంతి తోడ్పడుతుంది. ఇది మంచి నిద్రను అందిస్తుంది.

# సమతుల సూత్రాలు



మహిళలు సమతుల ఆహారాన్ని వేళ ప్రకారం తీసుకుంటూ, శారీరక వ్యాయామానికి సరైన ప్రాధాన్యమిస్తూ ఉంటే అధికబరువు సమస్యే దరిచేరదు. అయితే, చాలామందికి ఆహారం తీసుకోవడంలో సరైన ప్రణాళిక ఉండదు. దాంతో అధిక బరువుతో పాటు అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారన్నది పోషకాహార నిపుణుల అభిప్రాయం. ఆహార ప్రణాళికకు నిపుణులు అందిస్తున్న 5 సూత్రాలు..

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమైన ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది.

మనిషి తన అవసరాలకు అనుగుణంగా ఆహారం తీసుకోవాలి. ఆ ఆహారపదార్థాలు సరియైనపాళ్ళలో వుండాలి. అవి ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన శక్తినీ, అమినో ఆమ్లాలనీ, విటమిన్లనీ, లవణాలనీ, కొవ్వునీ, పిండి పదార్థాలనీ ఇవ్వగలిగి వుండాలి. ఇటు వంటి ఆహారాన్ని సమతుల్య ఆహారం అంటాం. ఆహారపదార్థాలు సరియైన పాళ్ళలో లేక పోతే... అంటే- కొన్ని పదార్థాలు ఎక్కువైనా, తక్కువైనా అందులోని సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. అయితే మనం రోజూ తినే ఆహారాన్నే కొద్దిగా మార్పులు, చేర్పులతో సమతుల్యంగా మలచుకోవచ్చు. సమ తుల్య ఆహారం కన్నా ఆరోగ్యకరమైనదీ, పుష్టికరమైనదీ సాధారణ శ్రమ చేస్తూ జీవనం సాగించే వారికి ఈ విధమైన ఆహారం సమతుల్యంగా ఉండవచ్చు.ఇందుకోసం నిపుణులు అందిస్తున్న పంచ సూత్రాలను చూద్దామా...

**1.ఆహార ప్రణాళిక:**

డైట్ ప్లాన్ సరిగ్గా ఉండాలి కదా అని ఒకే తరహా ఆహారంతో సరిపెట్టేయకూడదు. దీని వల్ల ఆ ప్రణాళిక సవ్యంగా నడవదు. కొన్ని రకాల పదార్థాలు మరికొన్నింటితో కలిపితే రుచిగానే కాదు, ఆరోగ్యానికీ మేలు కలుగుతుంది. అయితే, ఏ పదార్థాలు కలిపితే శరీరానికి మంచిది అనేవి తెలిసుండటం ముఖ్యం. ఉదాహరణకి- చేపలు ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని చాలామందికి తెలుసు. అయితే, చేపలను కూరల రూపకంగానే కాకుండా ఆవిరి మీద ఉడికించి, గ్రిల్ చేసి, ఇతర కూరగాయల సలాడ్స్‌తో తీసుకోవచ్చు.

**2.ఎంపిక ప్రధానం:**

లక్ష్యం వైపుగానే ఆహారపు అలవాట్లు ఉండాలి. మనకు నచ్చనిదె%నా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాన్ని కూడా మెల్ల మెల్లగా మొదలుపెట్టి శరీరానికి అలవాటు చేయవచ్చు. దీని వల్ల లక్ష్యానికి త్వరగా చేరువకావచ్చు.

**3.భాగస్వామి ఎంపిక:**

కుటుంబంలోనో, స్నేహితుల్లోనో, సహోద్యోగుల్లోనూ.. మీలాగే ఆహారనియమాలు పాటించే వ్యక్తిని ఈ నియమాల్లో భాగస్వామిగా ఎంచుకోండి. దీని వల్ల ఆహార నియమాలను పాటించడంలో ప్రోత్సాహం ఉంటుంది. వాయిదా వేసే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. వాయిదా వేసినా తిరిగి కొనసాగించే ధోరణి ఈ పద్ధతిలో ఎక్కువ.

**4.కితాబు ఇచ్చేసుకోకండి:**

మీకు మీరుగా నేను చాలా బాగా ఆహార నియమాలు పాటించగలనుఅనే కితాబు ముందే ఇచ్చుకోకండి. ఎప్పుడె%నా నియమాలకు విరుద్ధంగా ఉన్నప్పుడు మిమ్మల్ని మీరు తిట్టుకునే అవకాశం ఉంటుంది. ఈ విధానం వల్ల మీ ప్రణాళిక కూడా పూర్తిగా మూలన పడే అవకాశమూ ఉంది. అందుకే, ప్రతి రోజూ ఈరోజును కొత్తగా, ఇంకా మరింత ఆరోగ్యకరమైన ఆహార నియమాలతో ప్రారంభిస్తాను అనుకోండి.

**5.ఒత్తిడిని అదుపులో ఉంచండి:**

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమె%న ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది. అందుకని మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచుకొని, నియమాల అమలు సక్రమంగా జరిగేలా చూడాలి.

**సమతుల్య ఆహారం:**

1. బియ్యం - 520 గ్రా, 2. పప్పుధాన్యాలు - 50గ్రా 3. ఆకుకూరలు - 40గ్రా, 4. కూరగాయలు - 70 గ్రా, 5. దుంపలు - 60 గ్రా, 6.పాలు - 200 గ్రా, 7. నూనెలు - 45 మి.లీ, 8. చక్కెర, బెల్లం - 35 గ్రా. అయితే -న్యూట్రీషన్ మన ఆరోగ్యానికి సరిపోయే సమగ్ర ఆహారం సూచిస్తారు.

పప్పు ధాన్యాలకు బదులుగా రెండుకోడి గ్రుడ్లు లేదా 50 గ్రాముల మాంసం, చేప సమానపోషక విలువలు కలిగి వుంటాయి. కొద్దిగా మార్పులతో ఈ రకమైన పాళ్ళఆహారం తీసుకుంటే అది సమతుల్య ఆహారానికి దగ్గరగా వుంటుంది. సమతుల్య ఆహారంలోకి వివిధ అంశాల పోషక విలువలు తెలుసుకోవలసిన అవసరం చాలా వుంది.

**ఆకుకూరలు - కూరగాయలు:**

సమతుల్యఆహారంలో ఇవి అత్యంత విలువైన భాగాలు. పచ్చ టి తాజా ఆకుకూరల్లో, కూరగాయల్లో బి, సి, కె. విటమిన్లు, ఇను ము, కాల్షియం తదితరాలు పుష్కలంగా వుంటాయి. వీటి లో ప్రోటీన్లు, పిండి పదార్థాలూ, కొవ్వులు ఉండవు. అ యితే ఆకుకూరల్లో వుండే పీచుపదార్థం ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. అవసరానికి మించి లావుగా వున్నవాళ్లు తమ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయల్ని ఎక్కువచేయడం ద్వారా ఆహారాన్ని క్రమబద్ధం చేసుకోవచ్చు.

# ఈ లక్షణాలు మీకుంటే మీరు మేధావే..!



మేధావి అనే మాట వినగానే ముఖం అలా వెలిగిపోతుంది. ఓ మేధావి గురించి మాట్లాడినా, చెప్పినా, లేదా అతడిని చూసినా ఓ రకమైన సంతోషం కలుగుతుంది. ఇంతకీ మేధావి అంటే ఎవరు? అసలు అతడికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి? మేధావి గురించే మాట్లాడుకునే వారిలో మేధావి లక్షణాలు లేవా.. మేధావి కావాలంటే ఎలాంటి లక్షణాలు ఉండాలి అనే అంశంపై బ్రిటన్‌కు చెందిన ఓ అధ్యయనం కొన్ని వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా ఈ ఐదు లక్షణాలు ఉంటే మాత్రం మేధావేనట. ఆ లక్షణాలేమిటో ఒకసారి పరిశీలిస్తే..

**1. ప్రతి విషయం గురించి అమితమైన ఆసక్తి**

ఒకే అంశానికి పరిమితం కాకుండా నిరంతరం భిన్న విషయాలను పఠించి వాటిని నేర్చుకోవడం మేధావి లక్షణం. జీనియస్‌లంతా ఇలాగే చేస్తారట.

**2.మీలో మీరు మాట్లాడుకోవడం**

సాధారణంగా కొంతమంది వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుంటుంటారు. అప్పుడప్పుడు ఆ మాటలు బయటకు కూడా వినిపిస్తాయి. వారిని చూసి కొంతమంది నవ్వుకుంటారు కూడా. అయితే, అలా మాట్లాడుకునేవారు అస్సలు సిగ్గుపడొద్దట. ఎందుకంటే మేధావులు అలాగే చేస్తారని అధ్యయనం చెబుతోంది.

**3.పుస్తకాల పురుగు**

సాధారణంగా ఎవరైతే నిత్యం పుస్తకాల్లో మునిగి ఉంటారో వారంతా జీనియస్ అంట. వారు పిచ్చిపట్టిన వారిలా పుస్తకాలు చదువుతూ కనిపిస్తారట.

**4.కష్టాలతో ఎంజాయ్**

మేధావులు కష్టాలను సవాలుగా తీసుకుని, వాటిని సొంత తెలివితేటలతో పరిష్కరించుకొని ఆనందంగా గడిపేస్తారంట.

**5.తప్పులు క్షమించి మర్చిపోగలిగే తీరు**

సాధారణంగా మేధావులు తప్పు చేసిన వారిని క్షమిస్తారట. అసలు ఆ విషయాలను అంతపెద్దగా పట్టించుకోరంట. ఒక వేళ ఎవరైనా ఆ తప్పులను గుర్తు చేస్తే ఎప్పుడు? అవునా అంటూ జీనియస్‌లు ప్రతిస్పందిస్తారంట.

# ఆయుర్వేద వైద్యం ఉత్తమం

పిల్లలు సాధారణంగా తినడానికి మరాం చేస్తుంటారు. అలాంటి వారు ఇష్టంగా తినే విధంగా మరమరాలు(బొనుగులు), పేలాలను చిన్నగా దంచి ఆ మిశ్రమాన్ని ఉడికించి పిల్లలకు తినిపించాలి. రుచి కోసం నెయ్యి కూడా కలుపుకోవచ్చు. జొన్న అంబలి, జావా కూడా పిల్లలకు పట్టించాలి. రాగులతో చేసిన అంబలి కూడా వడదెబ్బ తగలకుండా పిల్లలను రక్షిస్తుంది. రాగులు పోషకాల్లో మిన్న అంటారు. సెరాలాక్ లాంటి వాటికన్నా సహజ సిద్ధంగా ఇంట్లో తయారు చేసిన రాగులతో మాల్టోవా, జావా తాగిస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటారు. చర్మం మృదువుగా కోమలంగా తయారవుతుంది. జుత్తు కూడా నిగనిగలాడుతుంది. కళ్లు తేజోవంతంగా నిగనిగలాడుతూ కనిపిస్తాయి.

**పళ్ల రసాలతో ఎంతో మేలు**


వేసవి తీవ్రత అంతకంతకూ పెరుగుతుండడంతో శరీరంలో నిస్సత్తువ ఆవహిస్తుంది. తాజా పళ్ల రసాలను తీసుకుంటే తక్షణ శక్తి లభించడమే కాకుండ పుష్కలమైన పోషకాలు లభిస్తాయి. ఎండ తీవ్రత వల్ల శరీరం డ్రైగా మారడాన్ని రసాలతో ఉపశమనం లభిస్తుంది. పాలు, నెయ్యి, చక్కెర మిశ్రమాన్ని రోజుకో చంచా చొప్పున తీసుకుంటే శరీరం అలసటకు గురి కాదు. తులసి ఆకులు, తేనే, అల్లం వామ పరగడుపున తీసుకుంటే వేసవిలో వచ్చే అన్ని వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.

**అల్లం తేనేతో అజీర్తికి చెక్**

పరగడుపున అల్లం తేనే కలిపి తీసుకుంటే ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా ఉండదు. వీలైతే జీలకర్ర, కొంచెం బెల్లం కలిపిన మిశ్రమాన్ని పరగడుపున తీసుకోవడం ద్వారా కడుపు శుభ్రం అవుతుంది. వడదెబ్బ తగలకుండా కూడా ఇది ఎంతో ఉపకరిస్తుంది. బెల్లం తీసుకోవడానికి ఇష్టపడని వారు ఓరల్‌డీహైడ్రేషన్ పౌడర్ కలుపుకొని నీటిని తీసుకుంటే మంచిది. ఓరల్ డీహైడ్రేషన్ పౌడర్ లేని పక్షంలో చక్కెర, చిటికెడు ఉప్పు మిశ్రమాన్ని కలిపి తీసుకుంటే చమటలు రాకుండా జాగ్రత్త పడవచ్చు.

**కొబ్బరి నూనేతో తైలమర్ధన**

తలకు కొబ్బరి నూనె రాసుకోరా అంటే ఈ కాలం పిల్లలు కొరకొరగా చూస్తారు. కానీ..పెద్దలకే కాదు పిల్లలకు కూడా కొబ్బరి నూనే వాడడం ఎంతో ఉపయుక్తం. తలకు, చేతులకు చక్కగా మర్ధన చేసుకోవాలి. చెవుల్లోనూ, ముక్కు లోపలి భాగంలోనూ కొబ్బరి నూనెను రాసుకోవాలి. చెవుల్లో నూనె పోసుకోవడం వల్ల కర్ణభేరి చల్లబడుతుంది. దీంతో మొదడు కూడా చల్లగా ఉంటుంది. కొబ్బరి నూనె కన్నా ఆముదం నూనే ఇంకా మంచిది.



జుత్తు ఒత్తుగా పెరగడమే కాకుండా చర్మం పొడిబారకుండా చూసుకుంటుంది.

సూపు..సూపర్!

చికన్, మటన్‌ల కంటే సూపులు చాలా బెటర్. చిన్న పిల్లలకు చక్కగా జీర్ణం అవుతుంది కూడా. ఎండలు అతిగా ఉంటే వేడితో వడదెబ్బ తగిలే ప్రమాదం ఎక్కువగా ఉంది. అందుకే చెవుల్లో కాటన్ దూది పెట్టుకుంటే.. వేడి నుండి కొంత ఉపశమనం లభించినట్లు అవుతుంది.

అతి వ్యాయామం అనర్థదాయకంసిక్స్ ప్యాక్ బాడీ కోరుకునే కుర్రాళ్లు జిమ్ముల చుట్టూ చక్కర్లు కొట్టడం పరిపాటి. అయితే ఇది ఎండాకాలం అన్న విషయాన్ని వారు ఒక సారి గమనంలో ఉంచుకోవాలి. వేసవిలో అతిగా వ్యాయామం చేయడం అంత మంచిది కాదు. జిమ్ములో ఎక్సైర్‌సైజులకు బదులు స్విమ్మింగ్ చేయడం చాలా ఉత్తమం. కొంత మంది చల్లని బీర్ లాంటి ఆల్కహాల్, మత్తు పదార్థాలు తీసుకుంటుంటారు. వేసవిలో అసలు తీసుకోకూడదని గమనించాలి.

కండరాల బిగుతుకు తైల మర్ధన

మసాజ్.. స్పా.. ఈకాలం పిల్లల టేస్ట్‌లు ఇవి. ఇవేం అలవాట్లు అని చీదరించుకునే తల్లిదండ్రులు ఉన్నారు మన సమాజంలో . అయితే కండరాల బిగుతుకు తైల మర్ధన తప్పని సరి. ఇది ప్రాచీన ఆయుర్వేదంలోనూ ఉంది. కాలంతో పాటు మనుషులు మారారు.. మనుషుల అభిరుచులూ మారాయి. ఇదే ఈకాలపు ఆధునిక ట్రెండ్ మసాజ్! తైలమర్ధన ద్వారా ఇమ్యూనిటీ పెరుగుతుంది. చర్మం డ్రైనెస్ తగ్గించడానికి వారానికి రెండు దఫాలు తైలమర్ధన ఎంతో ఉపయుక్తం.

**శనగపిండి నలుగుతో కాంతివంతమైన శరీరం**

శనగ పిండితో శరీరానికి నలుగు పెట్టుకుంటే శరీరం కాంతివంతంగా మెరుస్తుంది.

పసుపు, శనగపిండితో పిల్లలకు చక్కగా స్నానం చేయించి సాంబ్రాణి వేస్తే అలసలు పోతుంది. పిసి పిల్లలు హాయిగా నిద్ర పోతారు.

# నిబద్ధతతో శ్రమించాలి

- జీవీఎంసీ ఎన్నికలో మేయర్ పీఠం వైసీపీ దే
- టీడీపీ నుంచి వైసీపీ వలసలు పెరిగాయి
- వైసీపీ లో చేరిన టీడీపీ వార్డు ప్రధాన కార్యదర్శి



విశాఖపట్నం : రానున్న జీవీఎంసీ ఎన్నికలో వైసీపీ వార్డు నాయకులు , కార్యకర్తలు నిబద్దతతో శ్రమిస్తే ఎన్నికల్లో వైసీపీ విజయం సాధ్యమని వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె.రాజు పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 53 వ వార్డు పరిది పార్వతీనగర్ వైసీపీ వార్డు కార్యలయంలో వార్డు కార్పోరేటర్ అభ్యర్ధి బర్కత్ అలీ ఆధ్వర్యంలో బుదవారం ఏర్పాటు చేసిన బుత్ కన్వీనియర్ , కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కెకె .రాజు పాల్గున్నారు. ఈసందర్భంగా బుత్ కన్వీనియర్ , కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ మాట్లాడారు . రానున్న జీవీఎంసీ ఎన్నికలో వైసీపీ విజయం తథ్యమని జోష్యం చెప్పారు. ఎన్నికల ముందే టీడీపి నుంచి వైసీపీ లోకి వలసలు పెరిగాయని పెద్ద ఎత్తున టీడీపి వార్డు కీలక నాయకులు వైసీపీ లోకి చేరుతున్నారన్నారు. భవిష్యత్ లో టీడీపి కాలి కాక తప్పదన్న ఆయన వైసీపీ లో ప్రతి ఒక్కరి సముచిత స్థానం లబిస్తుందన్నారు. గత ఎన్నికల్లో నిరుద్యోగ యువతకు ఉద్యగా ఆశలు చూపి అధికారం చేపట్టిన చంద్రబాబు తన తనయుడికి మాత్రం మంత్రి పదవి కట్టబెట్టారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అదికారం లోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులైన యువతి , యువకులకు ఉద్యగా అవకశాలు కల్పించారని , రానున్న రోజుల్లో రాష్టంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేవిధంగా ముక్యమంత్రి వైఎస్ .జగన్ చర్యలు చేపడుతున్నారని అన్నారు .

**వైసీపీ లో చేరికలు ...**

ఉత్తర నియోజక వర్గం జీవీఎంసీ 53 వ వార్డు లో టీడీపీ కి చెందిన పలువురు నాయకులు బుదవారం వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె .రాజు సమక్షంలో వైసీపీ లోకి చేరారు. ఈమేరకు వైసీపీ 53 వ వార్డు కార్పోరేటర్ అభ్యర్ధి బర్కత్ అలీ ఆధ్వర్యంలో టీడీపీ వార్డు ప్రధాన కార్యదర్శి సదరం జ్ఞానేష్ తో పాటుగా యువకులు , మహిళలు వైసీపీ లోచేరారు . ఈసందర్భంగా కెకె .రాజు వైసీపీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు .

కార్యక్రమంలో ఉత్తర నియోజక వర్గం ఎన్నికల పరిశీలకులు రవిరాజు , నియోజక వర్గం ఇంచార్జ్ కళ్యాణి , వార్డు అద్యక్షులు గజ్జు వెంకటరెడ్డి , మైనారిటీ నాయకులు షేక్ .బాబ్జి , నాజిమ్ అబ్బాస్ , తదితరులు పాల్గున్నారు .



# ఇదే స్ఫూర్తితో పని చేయండి

- శ్రీకాకుళంలో టిడిపికి కాలం చెల్లింది
- యువ నాయకుడు కృష్ణ చైతన్యను శభాష్ డాక్టర్ అంటూ అభినందించిన సీఎం జగన్



తాడేపల్లి : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ తన తనయుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యతో కలసి బుధవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ మద్దతుదారులు అత్యధికశాతం విజయం సాధించడం ఎంతో గొప్ప విషయమని, టీడీపీకి బాగా పట్టున్న చోట్ల కూడా వైయస్సార్ కాంగ్రెస్ మద్దతుదారులు గెలుపొందడం, ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వాసాన్ని చూపిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బాగా పని చేశారంటూ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, ఆయన తనయుడు వైకాపా యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్యలను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

**శభాష్ డాక్టర్ :**

నరసన్నపేట నియోజకవర్గంలో మెజారిటీ పంచాయతీలను వైసీపీ మద్దతుదారులే చేజిక్కించుకునేలా యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య చేసిన ప్రణాళికాబద్ధమైన కృషిని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ సీఎం జగన్ కు వివరించారు. ఈ సమాచారంపై మరింత ఆసక్తితో జగన్ ఆరా తీశారు. నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలలో 115 చోట్ల వైసీపీ మద్దతుదారులే ఎన్నికకాగా, టీడీపీ మద్దతు దారులు కేవలం 20 పంచాయతీలకు మాత్రమే పరిమితమయ్యారని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యని శభాష్ డాక్టర్ అంటూ సీఎం అభినందించారు.

# అక్షర్ '6' విన్యాసం.. ఇంగ్లాండ్ విలవిల

మొతెరాలో టీమ్ఇండియా దుమ్మురేపింది. మోదీ స్టేడియంలో ఇంగ్లాండ్ను ఓ ఆటాడుకుంది. 'గులాబి చెర్రీ'ని గింగిరాలు తిప్పుతూ అక్షర్ పటేల్ మరోసారి '5o' వికెట్ల విన్యాసం ప్రదర్శించాడు. అతడికి అశ్విన్ (3 వికెట్లు) తోడవ్వడంతో ఇంగ్లిష్ జట్టు డే/నైట్ టెస్టు తొలి ఇన్నింగ్స్లో 112కు ఆలౌటైంది. ఇంగ్లాండ్ జట్టులో జాక్ క్రాలీ (53బీ 84 బంతుల్లో 10ఐ4) టాప్ స్కోరర్.

లంబూతో ఆరంభం

ప్రపంచంలోనే అతిపెద్ద స్టేడియం. కఠిన ప్రత్యర్థితో గులాబి పోరు. తన కెరీర్లో వందో టెస్టు. ఇంకేముంది ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్ను మరింత వేడుకగా మార్చుకున్నాడు సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ. జట్టు స్కోరు రెండు పరుగుల వద్దే ఇంగ్లాండ్ ఓపెనర్ డామ్ సిబ్లి (0)ని పెవిలియన్ పంపించి టీమ్ఇండియాకు శుభారంభం అందించాడు.

## అసూయ, ద్వేషాలతో గ్రామాల్లో అశాంతి సృష్టించవద్దు

- గ్రామ పంచాయతీ ఎన్నికలు ఒక ముగిసిన అధ్యాయం
- మన పల్లె - మన శాంతి - మనశ్శాంతి పేరుతో గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశం
- ప్రజలంతా సోదర భావంతో మెలగాలని విజ్ఞప్తి - తగాదాలతో గ్రామాలకు చెడ్డ పేరు తేవద్దు
- విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు,



విశాఖపట్నం : రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాత గ్రామాల్లో ఎటువంటి అల్లర్లుకు తావులేకుండా, ప్రతీ ఒక్కరూ శాంతి స్థాపనకు కృషి చెయ్యాలని, పోలీసుశాఖకు సహకరించాలని విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు ప్రజలకు బుధవారం నాడు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజలెవ్వరూ ఆసూయ, ద్వేషాలు పెంచుకోవద్దని, అందరూ సోదర భావంతో ఎటువంటి అల్లర్లు లేకుండా మెలగాలన్నారు. ఎవరైనా గొడవలు పడితే గ్రామాల్లో శాంతికి విఘాతం ఏర్పడుతుందని, పోలీసు కేసులు నమోదవుతాయన్నారు. పోలీసు కేసులతో చాలామంది భవిష్యత్తు దెబ్బతింటుందని, ఆర్ధికంగా కూడా చాలా నష్టపోయి, ఆర్ధిక ఇబ్బందులు పడతారన్నారు. పోలీసు కేసులు ఉంటే పెండ్లిళ్ళు, ఇతర శుభ కార్యాక్రమాల్లో ఆ గ్రామంపట్ల ఇతరులకు చెడ్డ అభిప్రాయం కలుగుతుందన్నారు. కావున, ప్రజలంతా గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తెచ్చేందుకు మంచి ప్రవర్తనతో మెలగాలని, రాజకీయాలు, పార్టీలకు అతీతంగా కలసి, మెలసి ఉండాలని, గ్రామం అంటే ఆత్మీయత, అనుబంధాలకు ప్రతీకలనే విధంగా ప్రతీ ఒక్కరూ వ్యవహరించాలన్నారు.

ఎన్నికలనేవి వస్తూ, పోతూ ఉంటాయని, వాటి కోసం గ్రామాల్లోని శాంతియుత వాతావరణాన్ని ఎవ్వరూ కలుషితం చేయొద్దన్నారు. ఎన్నికల తరువాత అశాంతిగా ఉన్న గ్రామాలను గుర్తించి, గ్రామాల్లో గ్రామ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలతో "మన పల్లె - మన శాంతి - మనశ్శాంతి" పేరుతో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ అన్నది రాజ్యాంగబద్ధంగా ఒక ముగిసిన అధ్యాయమని ప్రజలందరికీ అర్ధమయ్యే విధంగా తెలిపి, గ్రామాల్లో శాంతియుత వాతావరణంను నెలకొల్పేందుకు పోలీసు అధికారులు కృషి చెయ్యాలని విశాఖపట్నం రేంజ్ డిఐజి ఎల్.కే.వి.రంగారావు అన్నారు.

## ఎన్నికల ప్రచారంలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ



విశాఖపట్నం : ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ 21 వార్డ్ పరిధిలో గల తమిళ్ స్ట్రేట్, నేతాజీ వీధి, చర్చ్ పరిసర ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ , గత 12 సంవత్సాలుగా వార్డ్లో ప్రజల ఆదరాభిమానాలను గుర్తు చేస్తూ, ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. స్థానిక అభిమానులు ప్రచారం లో పాల్గొనడంతో ఆ ప్రాంతలో పండుగ వాతావరణం నెలకొంది. వంశి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వలన గడప గడప లో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు జగనన్న సంక్షేమం వైపు నడుస్తున్నారని , ప్రజలు అభివృద్ధి కాంక్షతో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయుటకు సంసిద్ధత తో ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కుల సంఘాల పెద్దలు, వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.


# 7 వార్డులో వ్యూహాత్మకంగా జనసేన అడుగులు..

- వార్డులో చాపకింద నీరులా చుట్టేస్తున్న జనసేన
- పచారంలో ముందంజ
- ప్రజలే జనసైనికుల అభ్యర్థి తరుపున ప్రచారం - వార్డులో కొత్త సమీకరణలు





మధురవాడ : క్షేత్రస్థాయిలో బలం పుంజుకుంటున్న జనసేన స్థానిక సమరంలో జీవీఎంసీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ప్రతి అవకాశాన్ని అంది పుచ్చుకుంటూ దూసుకుపోతుంది, ప్రత్యర్థి పార్టీ లైన వైసిపి, టిడిపి అభ్యర్థులకు దీటుగా ప్రచారాలు నిర్వహిస్తూ ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇవ్వడానికి గట్టి సన్నాహాలు చేస్తోంది.బిజెపి నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రచారంలో ముందంజ ఉన్నారు. మహిళలు,యువతే లక్ష్యంగా జనసైనికుల చేస్తున్న ప్రచారానికి ప్రధాన పార్టీలు చమటోడాల్సిన పరిస్థితి మధురవాడ గ్రేటర్ పరిధిలో ఏర్పడింది.ఇక జీవీఎంసీ 7 వార్డులో జనసేన ప్రచారం ఇప్పటికే స్పీడ్ పెంచింది. ఇప్పటికే జరిగిన అనేక సర్వేల్లో ఎవరు ఊహించని విధంగా జనసేన ప్రజల్లోకి చొచ్చుకుపోయింది. ప్రజల మన్ననలు



పొందుతూ ఓట్లను కొల్లగొట్టేందుకు ప్రచారం ముమ్మరం చేస్తున్నారు వార్డు అభ్యర్థి నాగోతి అమరావతి. స్థానిక సమరంలో అత్యధిక మెజారిటీతో గెలుపొంది అధికార పార్టీకి షాక్ ఇచ్చేలా వ్యూహాలు రచిస్తున్నారు. ఒకే సామజిక వర్గానికి చెందిన అభ్యర్థులు కావడంతో వార్డులో పోటీ వాడి వేడిగానే ఉండనుందని రాజకీయ విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. ఇక టీడీపీ నుంచి బరిలో ఉన్న అభ్యర్థి గెలుపుపై అంచనాలు గట్టిగానే ఉన్నపటికీ జనసేన అభ్యర్థి నాగోతి అమరావతి నాయుడు సైకిల్ స్పీడ్ కు బ్రేక్ లు వేసేలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని బహిరంగంగానే తెలుగు తమ్ముళ్లు గుసగుసలాడుకుంటున్నారు. ఓటర్లను ఇటు అధికార వైసీపీ గాని అటు టీడీపీ గాని అక్కటుకోలేక పోతున్నారు, వార్డులోని జనసేన మాత్రం ప్రధాన పార్టీలకు సవాళ్లు విసురుతూ పట్టు సాధించే విధంగా పావులు కదుపుతూన్నారు.అన్ని ప్రజలను అక్కటుకునే విధంగా జనసేన అభ్యర్థి ప్రచారాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వార్డులోని సమస్యలు తెలుసుకొని జనసేన ప్రజలముందుకు వెళుతూ తప్పకుండ పరిష్కారాదిసగా కృషి చేస్తామని హామీ ఇస్తున్నారు. ప్రధాన పార్టీలైన వైసీపీ ,టీడీపీ లకు ఎదురుదెబ్బ తగిలే అవకాశం లేకపోలేదని నిఘా వర్గాలే చెబుతున్నాయి.

గతంలో గ్రామాలన్నీ ఇప్పుడు లే అవుట్ లుగా మారి అపార్టుమెంట్లకు నెలవుగా మారిపోయాయి. వార్డులో వాంబే కాలనీ లాంటివి ఉన్నప్పిటికి గత ప్రభుత్వం గాని ఇప్పుడున్న అధికార పార్టీ గాని కాలనిలో మరమ్మతులు చేయించకోపోవడంతో ఓటర్లంతా జనసేన వైపే మొగ్గు చూపుతున్నారు. సుమారు 6 వేలుకు పైగా ఓటర్లు ఉన్న ఈ ప్రాంతంపై జనసేన వ్యూహాత్మంకంగా అడుగులు వేస్తూ ఓట్లర్లను ఆకర్షిస్తుంది. ఏదైమనప్పటికీ 7 వ వార్డులో ప్రధాన పార్టీలకు ఏమాత్రం తగ్గకుండా జనసేన అందరి అంచనాలను తలకిందులు చేస్తూ వ్యూహాత్మకంగా విజయం వైపు దూసుకుపోతోందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.


Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com